

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 29, మార్చి 2026 | 16 పేజీలు

ఐదు నియోజక వర్గాలు కానున్న




# వరంగల్..!

వరంగల్‌లో రెండు కొత్త నియోజకవర్గాలు..!

వరంగల్ ఇకా ఐదు నియోజకవర్గాలు..!

పునర్విభజన తో పెరగనున్న నియోజకవర్గాలు

రెండు కొత్త నియోజకవర్గాలకు కసరత్తు..

జనాభా లెక్కల ఆధారంగా ఏర్పాటు చేసే అవకాశం

ప్రస్తుత నియోజకవర్గాలకు మారనున్న హద్దులు

2లో

వరంగల్ సిటీ మార్చి28 ప్రభాతవార్త : శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన తో జిల్లా లో నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. ఈ బడ్జెట్ సమావేశాల్లో నియోజకవర్గ పునర్విభజన బిల్ కు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.అయితే డిలిమిటేషన్‌తో సాగిన పునర్వి భజన చట్టం ఎట్టకేలకు కొలిక్కిరానుంది. డీలిమిటేషన్ కమిషన్ (నియోజక వర్గాల పునర్విభజన సంఘం) అనేది భారతదేశంలో లోక్సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను,సీట్ల సంఖ్యను జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దానితో భారతదేశంలో ఇప్పటి వరకు నాలుగు సార్లు (1952, 1963, 1973, 2002) నియోజకవర్గాల పునర్విభజన జరిగింది.


## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మల్లారం చిన్నారి 2లో

## అడవిని చుట్టేసిన కారుచిచ్చు

### దగ్ధమైన సడువలమ్మ ఆలయం

పలిమెల, ప్రభాత వార్త

ప్రకృతి ఒడిలో కొలువై, భక్తుల కొంగుబంగారంగా విరా జిల్లుతున్న సడువలమ్మ దేవాలయం అగ్నికి ఆహుతైంది. అడవిలో అకస్మాత్తుగా వ్యాపించిన కారుచిచ్చు ధాటికి ఆలయం పూర్తిగా దహనమై, భక్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. గత కొద్దిరోజులుగా అడవిలో ముదురుతున్న ఎండల కారణంగా ఎండుటాకులు, గడ్డికి నిప్పు అంటుకుని కారుచిచ్చు చెలరేగింది.



2లో



2లో

జిల్లాలో ఇందనం నిల్వలు

## సమృద్ధిగా ఉన్నాయి...

జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి : జిల్లాలో గ్యాస్, పెట్రోల్ మరియు డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయం లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఎస్పి సంకీర్త్ తో కలిసి జిల్లా ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్, పెట్రోల్, డీజిల్ పై పటిష్ట పర్యవేక్షణ కొనసాగాలని ఆదేశించారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు.




## అక్రమాలకు అడ్డుకట్ట

గ్యాస్ బుకింగ్ మరింత పటిష్టం

ఈ కేవైసీకి ఈ నెల 31 తుది గడువు

క్యూ కడుతున్న వినియోగదారులు

గృహ వినియోగదారులకు నిబంధనలు వర్తింపు

2లో

గ్యాస్ బుకింగ్ చేసుకునే విధానంలో నూతన ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం తెరలేపింది. గ్యాస్ కొరత కారణంగా అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ కేవైసీ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటికే యుద్ధం కారణంగా గ్యాస్ అందని పరిస్థితి నెలకొంది. గ్యాస్ గోడౌన్స్ వద్ద వినియోగదారులు బారులు తీరుతు న్నారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడింది. ప్రభుత్వం మాత్రం గ్యాస్ కొరత లేదంటున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి

## ఐదు నియోజకవర్గాలు కానున్న వరంగల్..!

వరంగల్‌లో రెండు కొత్త నియోజకవర్గాలు..!

వరంగల్ ఇకా ఐదు నియోజకవర్గాలు..!

పునర్విభజన తో పెరగనున్న నియోజకవర్గాలు

రెండు కొత్త నియోజకవర్గాలకు కసరత్తు..

జనాభా లెక్కల ఆధారంగా ఏర్పాటు చేసే అవకాశం

ప్రస్తుత నియోజకవర్గాలకు మారనున్న హద్దులు



**వరంగల్ సిటి మార్చి28 ప్రభాతవార్త** శాసనసభ నియోజకవర్గాల పునర్విభజన తో జిల్లా లో నియోజకవర్గాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. ఈ బడ్జెట్ సమావేశాల్లో నియోజకవర్గ పునర్విభజన బిల్ కు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.అయితే డిలిమిటేషన్ తో సాగిన పునర్విభజన చట్టం ఎట్టకేలకు కొలిక్కిరానుంది. డీలిమిటేషన్ కమిషన్ (నియోజకవర్గాల పునర్విభజన సంఘం) అనేది భారతదేశంలో లోక్సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను,సీట్ల సంఖ్యను జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దానితో భారతదేశంలో ఇప్పటి వరకు నాలుగు సార్లు (1952, 1963, 1973, 2002) నియోజకవర్గాల పునర్విభజన జరిగింది.ఈ నియోజ కవర్గాల విభజన చట్టం 2001 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన జరిగింది.అయితే మళ్ళీ 2026 తర్వాత జరిగే మొదటి జనాభా లెక్కల వరకు నియోజకవర్గం లో మార్పులు లేకుండా కొనసాగుతుందని, ఇందులో ఏలాంటి మార్పు ఉండదని అప్పటి ప్రభుత్వం చట్ట సవరణ చేశారు.దానిలో భాగంగా సొమవారం జనాభా లెక్కలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో నియోజకవర్గాల పునర్విభజన మళ్ళీ తెరపైకి వచ్చింది.దానితో వరంగల్ జిల్లా లో రెండు కొత్త నియోజకవర్గాల ఏర్పడే అవకాశం ఉందని తెలుస్తోంది.2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 8,90,651జనాభా ఉండడంతో వరంగల్ జిల్లాలో 3 నియోజకవర్గాలు కొనసాగుతున్నాయి. వాటికి తోడు ఈ 15 సంవత్సరాల కాలంలో పెరిగినా జనాభా ఆధారంగా ఇంకా రెండు నియోజకవర్గాలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.ఒక నియోజకవర్గానికి 2.50లక్షల జనాభా ఆధారంగా చూసుకున్న పక్కాగా వరంగల్ జిల్లాలో రెండు కొత్త నియోజకవర్గాల పెంపుకు అవకాశం ఉంటుందని అధికారులు సైతం చర్చిస్తున్నట్టు సమాచారం.కాగా ఒక వేళ నియోజకవర్గాల పెంపు జరుగుతే వరంగల్ తూర్పు,నర్సంపేట, వర్ధన్నపేట తో పాటు వరంగల్ సెంటర్,(అండర్ బ్రిడ్జి నుండి అటు వైపు లేదా ఇటువైపు), మామునూరు లేదా గీసుకొండ ను నియోజకవర్గాలుగా ఏర్పాటు చేసే అవకాశం ఉందని చర్చ సాగుతుంది.కాని ప్రభుత్వం మాత్రం వరంగల్ సెంటర్ తో పాటు మామునూరు నియోజకవర్గంగా ఏర్పాటు చేయడానికి మొగ్గు చూపుతున్నట్లు సమాచారం..! మామునూరులో పెద్ద పెద్ద ప్రభుత్వ కార్యాలయాలు ఉండడం నియోజకవర్గ ఏర్పాటుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఎయిర్ పోర్ట్,బెటాలియన్,పోలీస్ ట్రైనింగ్ కళాశాల,వెటర్నరీ యూనివర్సిటీ,సెంట్రల్ జైల్,పశు పరిశోధన శిక్షణ కేంద్రం,ఎన్ సిసి శిక్షణ కేంద్రం,విద్యుత్ సబ్ స్టేషన్,నవోదయ స్కూల్,ఎసిపి కార్యాలయం లాంటి తరహాలో మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉండడం తో మామునూరు ను నియోజకవర్గం చేయడానికి ప్రభుత్వం పునః ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది..! దానికి తోడు ప్రభుత్వ స్థలాలు అనుకూలంగా ఉండడం తో గీసుకొండ కంటే మామునూరును కొత్త నియోజకవర్గాల ఏర్పాటులో చేర్చాడానికి ప్రభుత్వం, సంబంధిత అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం..!

## జిల్లాలో ఇందనం నిల్వలు

# సమృద్ధిగా ఉన్నాయి...

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో జిల్లాలో గ్యాస్, పెట్రోల్ మరియు డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఎస్పి సంకీర్త్ తో కలిసి జిల్లా ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్, పెట్రోల్, డీజిల్ పై పటిష్ట పర్యవేక్షణ కొనసాగాలని ఆదేశించారు. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే నిత్యావసర సరుకుల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం లక్షా 20 వేల మంది గ్యాస్ వినియోగిస్తున్నారని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులకు యధావిధిగా గ్యాస్ సరఫరా జరుగుతుందని, ఆయా శాఖల అధికారులు. పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పెట్రోల్, డీజిల్ అత్యవసర సేవలకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల్లో డిటీలు, ఎస్ ఐ.లు పర్యవేక్షణ చేస్తున్నారని, వాహనాలు తనిఖీ చేసి కేసులు నమోదు చేయాలని ఆర్టిఓ కు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులు, పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల బుకింగ్ సైకిల్ అమలులో ఉందని, బుకింగ్ క్రమం ప్రకారమే సిలిండర్ సరఫరా జరుగుతోందని తెలిపారు. సిలిండర్ డెలివరీ సమయంలో ఓటిపి విధానం తప్పనిసరిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల అమాంతం బుకింగ్‌లు పెరగడం వల్ల డిమాండ్ అధికమవుతోందని గుర్తించిన కమిటీ, ప్రజలు అవసరానికి మించి బుకింగ్ చేయకుండా, నిల్వలు చేయకుండా ఉండాలని సూచించారు. పాఠశాలలు, హాస్టళ్లలో ఎల్పీజీ వినియోగంపై వెల్ఫేర్ అధికారి, డీఈఓ పర్యవేక్షణ చేయాలని, వార్డెన్లు, హెడ్‌మాస్టర్లు సరైన వినియోగం చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా కొరత ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు కూడా సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. బ్లాక్ మార్కెటింగ్, అనధికార రీఫిల్లింగ్ సెంటర్లు, అక్రమ నిల్వలు మరియు విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్యాస్, పెట్రోల్, డిజిల్ నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ, పోలీస్ శాఖతో కట్టుదిట్టమైన అమలు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. గృహ వినియోగ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగించడం, మళ్లింపు, నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి మొత్తం 19 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. హోటళ్లు, ధాబాలలో అక్రమంగా వినియోగిస్తున్న సిలిండర్లను స్వాధీనం చేసుకుని, సంబంధితులపై నిత్యావసర వస్తువులు చట్టం 1955 సెక్షన్ 6తి కింద కేసులు నమోదు చేశామన్నారు. కమిటీ కఠినంగా వ్యవహరించాలని నిరంతర తనిఖీలు, అప్రమత్తత ప ద్వారా అక్రమాలను పూర్తిగా అరికట్టాలని సూచించారు. అధికారులు పారదర్శక సరఫరా, సమర్థవంతమైన పర్యవేక్షణ, సమయానుకూల నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.ఎస్పి సంకీర్త్ మాట్లాడుతూ... జిల్లాలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ డీలర్లు తో సమావేశం నిర్వహించామని తెలిపారు. ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలు నమ్మి ఆందోళన చెందొద్దని సూచించారు. జిల్లాలో సరిపడా నిల్వలు ఉన్నాయని ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. అసత్య ప్రచారాలపై పర్యవేక్షణ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఎలాంటి రద్దీ లేకుండా పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడోన్లు వద్ద పటిష్ట నిఘా.కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ డీఈఓ రాజేందర్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, సంక్షేమ శాఖల అధికారులు, హెచ్పీసీఎల్ సేల్స్ ఆఫీసర్ అమర్త్యదాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో జీడీకే॥ ఇంక్లైన్

మౌళిక సౌకర్యాల లేమి

పరిసరాల పరిశుభ్రతలో నిర్లక్ష్యం

జంతువుల బెడదతో ఇబ్బందులు

అండర్ గ్రౌండ్‌లో తీవ్రమైన సమస్యలు

గాలి సరఫరా లోపంతో అనారోగ్యాలు

భద్రతా ప్రమాణాల లోపం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** జీడీకే11 ఇంక్లైన్ గనిలో ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. కనీస మోలిక సదుపాయాల నుంచి భద్రతా చర్యల వరకు అనేక అంశాల్లో యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని కార్మికులు ఆరోపిస్తున్నారు. మోలిక సౌకర్యాల లేమి గనిలో పనిచేస్తున్న ఉద్యోగులకు అవసరమైన కనీస సదుపాయాలు కూడా అందుబాటులో లేవని కార్మికులు వాపోతున్నారు. తాగునీరు, విశ్రాంతి స్థలాలు, శుచిత వంటి అంశాల్లో తీవ్ర లోపాలు ఉన్నాయని పేర్కొంటున్నారు.పరిసరాల పరిశుభ్రతలో నిర్లక్ష్యం గని పరిసర ప్రాంతాలు అస్వచ్ఛంగా మారాయని, దీనిపై పలుమార్లు అధికారులకు వినతిపత్రాలు అందించినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.జంతువుల బెడదతో ఇబ్బందులు ఉద్యోగులు భోజనం చేసే సమయంలో కోతులు, కుక్కలు విరుచుకుపడుతున్నాయని, దీంతో భయాందోళనల మధ్య ఆహారం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.అండర్ గ్రౌండ్‌లో తీవ్రమైన సమస్యలు గని భూగర్భ భాగంలో పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయని కార్మికులు పేర్కొన్నారు. అక్కడ పని చేయడం రోజురోజుకు కష్టసాధ్యంగా మారుతోందని తెలిపారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మల్లారం చిన్నారి

### ప్రాజ్ఞాత్మిక అరుదైన రికార్డు



**భీమదేవరపల్లి :మార్చి 28 (ప్రభాత వార్త)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన పెద్ది ప్రాజ్ఞాత్మిక తన అసాధారణ జ్ఞాపకశక్తితో ఐదేళ్ల ప్రాయంలోనే జాతీయ స్థాయి గుర్తింపు పొంది అందరినీ ఆశ్చర్య పరిచింది. భారత నగరాల మారుపేర్లను అత్యంత వేగంగా చెప్పి ప్రతిష్టాత్మకమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో తన పేరును లిఖించుకుంది. మల్లారంకు చెందిన పెద్ది హరికృష్ణ, శిరీష దంపతుల కుమార్తె ప్రాజ్ఞాత్మిక కేవలం 52 సెకన్ల వ్యవధిలోనే భారతదేశంలోని 39 ప్రధాన నగరాల మారుపేర్లను అనర్గళంగా చెప్పి ఈ ఘనత సాధించింది.ఈ అద్భుత ప్రదర్శనకు గుర్తింపుగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ఆమెను ఐవిఆర్ విజేతగా ప్రకటించింది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ సర్టిఫికేట్,మెడల్ సాధించింది. ఈ సందర్భంగా ప్రాజ్ఞాత్మిక తల్లిదండ్రులు మాట్లాడుతూ, తమ కుమార్తె చిన్నతనం నుండే విషయాలను త్వరగా నేర్చుకుంటుందని, ఆమె ప్రతిభకు జాతీయ స్థాయి గుర్తింపు రావడం పట్ల ఎంతో గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రాజ్ఞాత్మిక అసాధారణ ప్రతిభను చూసి స్థానికులు, బంధువులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ చిన్నారికి అభినందనలు తెలిపారు.

# అక్రమాలలకు అడ్డుకట్ట

గ్యాస్ బుకింగ్ మరింత పటిష్టం

ఈ కేవైసీకి ఈ నెల 31 తుది గడువు

క్యూ కడుతున్న వినియోగదారులు

గృహ వినియోగదారులకు నిబంధనలు వర్తింపు

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** గ్యాస్ బుకింగ్ చేసుకునే విధానంలో నూతన ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం తెరలేపింది. గ్యాస్ కొరత కారణంగా అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ కేవైసీ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటికే యుద్ధం కారణంగా గ్యాస్ అందని పరిస్థితి నెలకొంది. గ్యాస్ గోడౌన్స్ వద్ద వినియోగదారులు బారులు తీరుతున్నారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడింది. ప్రభుత్వం మాత్రం గ్యాస్ కొరత లేదంటున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇంతకుముందు గ్రామాల్లో డోర్ డెలివరీ చేయగా ప్రస్తుతము వినియోగదారులు గ్యాస్ గోడౌన్స్ వద్దకు వచ్చి గ్యాస్ తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గ్యాస్ సిలిండర్ పొందాలంటే బుకింగ్ నిమిత్తం గృహ వినియోగదారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. ఇంతకుముందు ఈ కేవైసీ గ్యాస్ రాయితీ పొందేందుకు మాత్రమే చేయించుకోగా ప్రస్తుతము గ్యాస్ బుకింగ్ చేయించుకోవాలన్న ఈ కేవైసీ చేయించుకోవాలని కేంద్ర ప్రభు త్వం ఆదేశించింది. ఈనెల 31 లోపు ఈ కేవైసీ చేయించుకోవలసి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వము గడువు ఈనెల 31గా విధిస్తూ పేర్కొంది. దీంతో గ్యాస్ కార్యాలయాల వద్ద గృహ వినియోగదారులు ఈ కేవైసీ చేయించుకునేందుకు క్యూ కడుతున్నారు. మీసేవ కేంద్రాలతో పాటు గ్యాస్ ఏజెన్సీలలో కూడా ఈ కేవైసీ చేయించుకునేందుకు వినియోగదారులు వెళ్తున్నారు. ఈ కేవైసీ చేయించుకోని వారు మాత్రమే ప్రస్తుతము చేయించుకోవాలి. గృహ వినియోగదారులకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుంది. ఉమ్మడి జిల్లాలో ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, దీపం గ్యాస్ కనెక్షన్లు, సాధారణ కనెక్షన్లు ఉన్నాయి. గ్యాస్ కొరత ఉండటంతో ఇష్టానుసారం బుకింగ్ చేస్తూ కొందరు సిలిండర్లను పక్కదారి పట్టిస్తూ బ్లాక్‌లో అమ్ముతున్నట్లు గుర్తించిన అధికారులు అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ కేవైసీ విధానాన్ని ప్రవేశ పెట్టారు. పీఎం యువై వినియోగదారులు ఈ ప్రక్రియను సంవత్సరానికి ఒకసారి చేయాలి. అది కూడా ఏడు సిలిండర్లు కొనుగోలు చేసి తర్వాత రాయితీ పొందడానికి మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుంది. గ్రామాల్లో మృతి చెందిన వారి పేరును ఉన్న బుక్స్ పై బుకింగ్ చేస్తున్నారు. అంతేకాకుండా వలస వెళ్లిన వారి పేరుతో ఉన్న కనెక్షన్లపై సిలిండర్లను బుక్ చేస్తున్నారు. ఈ అక్రమాలను అడ్డుకట్ట వేసేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ కేవైసీ విధానం ప్రవేశపెట్టింది. మొబైల్ యాప్ ద్వారా ఈ ప్రక్రియను ఉచితంగా చేసుకోవచ్చు. మొబైల్ కు ఆధార్ లింకు తప్పనిసరిగా ఉండాలి. ఈ కేవైసీ చేయించుకొని వారు వెంటనే చేయించుకోవాలని సంబంధిత శాఖ అధికారులు అంటున్నారు. లేని పక్షంలో రాయితీ తోపాటు బుకింగ్ చేసుకునే అవకాశం కోల్పోతారని పేర్కొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలి

నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త

గర్భిణీ స్త్రీలు, బాలింతలు తాము ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో బాలలకు పౌష్టికాహారాన్ని అందించి ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అంగన్‌వాడి టీచర్ బత్తిని శిరీష అన్నారు. శనివారంనర్సంపేట రామ్‌నగర్ ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్‌లో ఆమె మాట్లాడుతూ సెంటర్ లో ప్రతి నెలలో నాలుగవ శనివారము ఈ సి సి డే ప్రీస్కూల్ పిల్లలకు నెలలు చెప్పిన కార్యక్రమాల గురించి మంచి అలవాట్లు ప్రీ స్కూల్ ఇలాంటి పోషకాహారం తీసుకోవాలి తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు పిల్లల మీద తీసుకోవాలి అంగన్వాడి సెంటర్లో ప్రతిరోజు నిర్వహించే కృత్యముల గురించి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రీ స్కూల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.

–నాల్గవ అంగన్వాడీ కేంద్రంలో....



పట్టణ పరిధిలోని 4వ అంగన్వాడి కేంద్రంలో ఈసీసీడే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడి టీచర్ నల్లభారతి బడికి సంసిద్ధత పిల్లల్లో నైపుణ్యాలు అనే అంశంపై మాట్లాడారు. రెండున్నర సంవత్సరాలు పూర్తయిన తరువాత అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ కు చేర్చిన పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యనందిస్తున్నాము అని ఈ కేంద్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక అంగన్వాడి టీచర్ నల్ల భారతి, ఎండీ గౌసియా, ఆయా



సునీత, ప్రీస్కూల్ పిల్లల తల్లులు చామంతుల మానస, నగునూరి మోనిక, బూస ప్రవళిక, బల్ల అనూష, రామగిరి శిరీష, మద్దెల శృతి, బాదావత్ దివ్య, బొల్లు శ్రావణి, అయిత శ్రీకళ, బోళ్ల సుష్మిత, బల్ల కవిత, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## హెల్మెట్స్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి..

## - డీసీపీ రాజమహేంద్రనాయక్





బచ్చన్నపేట, మార్చి 28 ప్రభాతవార్త :

ద్విచక్ర వాహనదారులు ప్రతీ ఒక్కరూ హెల్మెట్లు ధరించి వారి ప్రాణాలు కాపాడుకోవాలని జనగామ డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ పిలుపునిచ్చారు. వరంగల్ సిపి సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు బచ్చన్నపేట లో శనివారం బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నర్సింగరావు సహకారంతో హెల్మెట్స్ పంపిణీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించడంవల్ల చాలా సందర్భాల్లో ప్రాణాపాయం నుండి బయటపడే అవకాశం ఉంటుందని వివరించారు. అంతే కాకుండా వాహనం నడిపే సమయంలో ఇంట్లో మన ఆత్మీయ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని గుర్తు పెట్టుకోవాలని, అతి వేగం పనికిరాదన్నారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా చట్టరీత్యా కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ఎసిపి నీతిన్ పండారి చేతన్, నర్మెట్ట సిఐ అబ్బయ్య, బచ్చన్నపేట ఎస్ఐ హమీద్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ




నర్మెట, మార్చి 28 ప్రభాతవార్త :

మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షిస్తూ, సేవాగ్రామం చారిటబుల్ ట్రస్ట్ మరో కీలకమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. నర్మెట్ట పరిధిలోని పేద మహిళలకు, వృద్ధులకు అండగా నిలిచే ఉద్దేశంతో ఉచిత కుట్టు మిషన్లతోపాటు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. గత కొన్ని నెలలుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న 12మంది లబ్ధిదారులకు వారు స్వయంఉపాధి పొందేలా కుట్టు మిషన్లను ఉచితంగా వారికి అందజేసి సర్టిఫికెట్ అందచేశారు. అనంతరం ట్రస్ట్ ప్రతినెల యధాతథంగా చేపట్టే సేవా కార్యక్రమంలో భాగంగా సుమారు 50మంది పేద ఒంటరి మహిళలకు, వృద్ధులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు, ముఖ్యంగా మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ వారికి భరోసా కల్పించడమే తమ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ ఏరువ విన్సెంట్‌రెడ్డి, ఎరువ చిన్నపురెడ్డి, దినేష్ రెడ్డి, కేకే రెడ్డిలు, ప్రశాంత్ పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో పారిశుద్ధ్య నివారణ పనులు



చెన్నారావుపేట, మార్చి 28, ప్రభాతవారన

మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం పారిశుద్ధ్య నివారణ పనులు చేపట్టారు. ఈ మేరకు సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌తో కలిసి పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన కాలువలు అంతర్గత డ్రైనేజీలలో పేరుకుపోయిన మురుగు నీరు, చెత్త, మట్టి వంటి అవరోధాలను పూర్తిగా తొలగించేలా చూస్తామన్నారు. గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయడం ద్వారా దోమలు, దుర్వాసనలు, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హంస విజయరామ రాజు, మండల నాయకులు మహేందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి నర్సయ్య, వార్డు సభ్యులు రాజిత సతీష్, రాధిక, రాజు, అజ్మీర భారతి, రాజు, కంకల అశ్విని, రాజు, ఎల్ల గౌడ్, భావాని, సురేందర్, అశోక్, శ్రీకాంత్, వంశీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ సంతోష్‌కుమార్ గుప్తాపై దాడి హేయనీయం

జనగామ టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సంతోష్ కుమార్ గుప్తాపై భౌతిక దాడి జరిగిన ఘటనపై ఆర్యవైశ్య మహాసభ తొలి అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద గుప్తా శనివారం ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి సేవచేసే వైద్యులపై ఇలాంటి దాడులు జరగడం ఆందోళనకరమన్నారు. డాక్టర్ సంతోష్ కుమార్‌పై అకారణంగా దాడిచేసి అసభ్యపదాలతో దూషించిన వారిని వెంటనే వారిపై కఠినచర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సంతోష్‌కుమార్ దాడిపట్ల పలువురు ఖండించారు. వారిలో డాక్టర్ సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ పెద్ది శశిధర్‌గుప్తా, అరుగుల శ్రీనివాస్, గట్టు వెంకటేశ్వర్లు రామిని శ్రీనివాస్, గొడిశాల శివరామకృష్ణ, లగిశెట్టి వీరలింగం, ఎర్రం ప్రసాద్, జైన వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## వారాంతపు సంత వేలం ప్రకటన

తరిగొప్పుల, మార్చి 28 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలకేంద్రంలోని వారాంతపు అంగడిలో పలుహక్కులకు బహిరంగ వేలంపాటను 30వ తేది సోమవారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 10 గంటలకు సర్పంచ్ జ్యోతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ శనివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈవేలంపాట కాలవ్యవది ఒక ఏడాది (2026-27)వరకు ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు పదివేల రూపాయల నగదు డిపాజిట్ చేసి పాట దక్కించుకోవాలని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



దుగ్గొండి, మార్చి 28, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలకు 108 అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా మేనేజర్ గుర్రపు భరత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం 108 అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా 108 వాహనంలో పరికరాలను పరిశీలించారు. ఈ వేసవి కాలంలో వడదెబ్బకు తగిలిన వారిని రక్షించే పరికరం అంబులెన్స్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజలు ఆపదలో ఉన్న వారు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేస్తే అందుబాటులోకి వస్తుందన్నారు. గర్భిణీ స్త్రీలు 102 అంబులెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి పైలెట్ కోరికల నర్సింగరావు, పైలెట్ శ్రీనివాస్‌లు, సుమన్, సరితలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

దుగ్గొండి, మార్చి 28, ప్రభాతవార్త



తెలంగాణ వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పుల పాలైన మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర మాజీ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి మోడెం విద్యాసాగర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు, గృహ నిర్భందాలు చేయడం హేయమైన చర్య అన్నారు. పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాదిన్నర కాలంగా అడిగిన ఇవ్వక పోవడం సరికాదన్నారు. ఈ నెల 30న సోమవారం ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం మాజీ సర్పంచ్‌ల సంఘం జేఏసీ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి



దుగ్గొండి, మార్చి 28, ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని స్థానిక సర్పంచ్ కొలుగూరి సుజాత అన్నారు. మండలంలోని రేకంపల్లి అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఈసీ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు నెల రోజులు ఆట పాటల ద్వారా విద్యను నేర్పించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాల సంఖ్యను పెంచే విధంగా చేయాలన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందేవిధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ జయరాణి, అంగన్వాడీ టీచర్ స్వరూప, ఉపాధ్యాయులు తదితులు పాల్గొన్నారు.




# అడవిని చుట్టేసిన కారుచిచ్చు

**దగ్ధమైన సడువలమ్మ ఆలయం**

పలిమెల, మార్చి 28, ప్రభాత వార్త

ప్రకృతి ఒడిలో కొలువై, భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న సడువలమ్మ దేవాలయం అగ్నికి ఆహుతైంది. అడవిలో అకస్మాత్తుగా వ్యాపించిన కారుచిచ్చు ధాటికి ఆలయం పూర్తిగా దహనమై, భక్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. గత కొద్దిరోజులుగా అడవిలో ముదురుతున్న ఎండల కారణంగా ఎండుటాకులు, గడ్డికి నిప్పు అంటుకుని కారుచిచ్చు చెలరేగింది. గాలి వేగానికి ఈ మంటలు వేగంగా వ్యాపించి, అటవీ ప్రాంతంలో



ఉన్న సడువలమ్మ దేవాలయాన్ని చుట్టుముట్టాయి. ఆలయ నిర్మాణం చుట్టూ ఉన్న చెట్లు, ఎండు కట్టెలు మంటలకు ఇంధనంలా మారడంతో, క్షణాల్లోనే ఆలయం మంటల్లో కలిసిపోయింది. ఈ విషాద ఘటనపై ఆలయ పూజారి తొర్రం రమేష్ మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "తరతరాలుగా భక్తుల నమ్మకానికి నిలయమైన ఈ ఆలయం కళ్లముందే బూడిదవ్వడం తట్టుకోలేకపోతున్నాం. అడవిలో చెలరేగిన మంటలు ఆలయ ప్రాంగణాన్ని కమ్మేయడంతో లోపల ఉన్న వస్తువులు, పీఠం అన్నీ కాలిపోయాయి" అని ఆయన తెలిపారు. ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన ఈ నష్టం పలిమెల ప్రాంత సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక వారసత్వానికి పెద్ద దెబ్బ. ప్రభుత్వం మరియు దాతలు ముందుకు వచ్చి సడువలమ్మ ఆలయాన్ని తిరిగి నిర్మించాలని స్థానికులు వేడుకుంటున్నారు.

## కాటారంలో ఉచితంగా కూరగాయల విత్తనాల పంపిణీ

కాటారం, మార్చి 28, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు మేలు చేకూర్చేలా ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు హార్టికల్చర్ అధికారిణి మణి తెలిపారు. ఈ మేరకు శనివారం వారు మాట్లాడారు. రాబోయే సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కాటారం మండల కేంద్రంలోని అంగడి బజార్‌లో ఈ విత్తనాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆమె వెల్లడించారు. నూతన వంగడాలను రైతులకు చేరవేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఉచిత విత్తనాలను పొందాలనుకునే రైతులు ఈ క్రింది ధ్రువీకరణ పత్రాలను వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు:వ్యవసాయ భూమి పట్టా పాసుబుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటో కావాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక నిధులతో రూపొందించిన ఈ కార్యాచరణను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని డీఏవో మణి కోరారు. కేవలం రైతులకు మాత్రమే విత్తనాలు పంపిణీ చేయబడతాయని, ఆధునిక సాగు పద్ధతులతో కూరగాయల సాగు చేపట్టి అధిక లాభాలు గడించాలని ఆమె ఆకాంక్షించారు.

## దేవరాంపల్లి గ్రామంలో గాలికుంటు టీకా కార్యక్రమం

కాటారం, మార్చి 28, ప్రభాతవార్త

కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు, పశుపోషకులకు టీకాల ప్రాముఖ్యతను వివరించారు. రేగులగూడెం సర్పంచ్ పాగే ఆమనిసురేష్ పశువులను తరలించడానికి, రైతులకు సమాచారం అందించడానికి సహకరించారు. పశువులు త్వరగా విడవకుండా ఉండేలా చూశారు. అందరూ టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు.డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి పికార్నో వైరస్ వల్ల సోకే అంటువ్యాధని, తెలంగాణలో ఓ , ఏ , ఏఎస్ఐఏ 1 రకాలు ప్రధానమని తెలిపారు. మరణాలు తక్కువగా ఉన్నప్పటికీ, పాల దిగుబడి, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గుతాయని, సంకరజాతి పశువుల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెప్పారు.పశువుల్లో అధిక జ్వరం (104ఎఫ్ 106ఎఫ్ ), నోరు, కాళ్ల గిట్టల మధ్య బొబ్బలు, నోటి చొంగ కారడం, పాలు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. మేత, నీరు తీసుకోక నీరసించి మరణించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పశువుల పాకలను శుభ్రంగా ఉంచడం, 4 నెలలు దాటిన దూడలు, పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు (ప్రతి 6 నెలలకు ఒకసారి) టీకాలు వేయించాలన్నారు. వ్యాధి సోకినవి వేరుచేసి, పుండ్లను పొటాషియం పర్మాంగనేట్‌తో శుభ్రపరచి, నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ వాడాలన్నారు. ఈ సంవత్సరం ఉచిత టీకాల కార్యక్రమంలో పశువైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శించి, 3 నెలలు దాటిన గేదె, ఆవు జాతి పశువులకు టీకాలు వేస్తారన్నారు. రైతులు టీకాలు వేయించుకొని, చెవిపోగు వేయించి, భారత్ పశుదాన్ అప్ లో నమోదు చేయాలని కోరారు. శనివారం 62 గేదలకు, 10 గోజాతి పశువులకు టీకాలు వేసినట్టు వెల్లడించారు. పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్, డాక్టర్ ధీరజ్, పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానాబేగం, పశుమిత్రలు నజీమా, గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సూరారంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గు వేసే కార్యక్రమం

**సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పిలుపు**

మహాదేవపూర్, మార్చి 28, ప్రభాతవార్త



మండల పరిధిలోని సూరారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఎంపికైన లబ్ధిదారుల స్థలాల్లో ముగ్గు వేసే కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల శంకరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారుల సమక్షంలో లేఅవుట్ ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మేకల శంకరమ్మ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకుని నిరుపేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించారని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం, నిర్దేశించిన కాలపరిమితిలోపు లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆమె కోరారు. ఈ పథకాన్ని అర్హులైన వారు ఒక వరంగా భావించి, పారదర్శకంగా ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకుని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న, వార్డు సభ్యులు ఓడేటి లచ్చిరెడ్డి, చల్ల మహేశ్వర్ రెడ్డి, తూటివెర్ల సోనీ శేఖర్, తలారి రవి సాగర్, పంచాయతీ సెక్రెటరీ అంజలి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడక ప్రతాప్ రెడ్డి మరియు ఇతర గ్రామ ప్రముఖులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

మహాముత్తారం, మార్చి 28, ప్రభాతవార్త



మహాముత్తారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన కట్ల శశ్వంత్ అనే విద్యార్థి ఇటీవల విడుదలైన సైనిక్ స్కూల్ ఫలితాల్లో అద్భుతమైన సత్తా చాటాడు. మండల కేంద్రానికి చెందిన కట్ల స్వప్న రమేష్ దంపతుల కుమారుడైన శశ్వంత్, మహాముత్తారం ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. 6వ తరగతి ప్రవేశ పరీక్షలో అసాధారణ ప్రతిభ కనబరిచి, ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ సమీపంలోని నేతాజీ సైనిక్ స్కూల్‌లో సీటు సాధించాడు.ఈ విజయాన్ని హర్షిస్తూ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందనికి ఇది గురుకుల ఫలితాలు, సైనిక్ స్కూల్ ఫలితాలు నిదర్శనం అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కూడా ఈ అవకాశాన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రతి బలాన్ని చూపిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా అత్యంత ప్రతిభావంతుడైన శశ్వంత్‌ను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు ఘనంగా అభినందించారు.

## జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

మహాదేవపూర్, మార్చి 28, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వర గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఆరవ రోజు సజావుగా సాగాయి. వాలంటీర్లు గ్రామ పరిసరాల పరిశుభ్రతతో పాటు గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇ. మాధవి సమస్యను పరిష్కరించడానికి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయుట గురించి స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్లను సంప్రదించగా సానుకూలంగా స్పందించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సుస్మిత, డాక్టర్ హరిణి తమ వైద్య బృందంతో ఆరోగ్య శిబిరం నిర్వహించి గ్రామ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు సూచనలు అందించారు.వైద్య బృందంలో బి. కీర్తి, స్వరూప, ఫార్మసిస్ట్ పుష్పలత, వెంకటేష్ పాల్గొని రోగులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ ఆరోగ్య శిబిరం ద్వారా గ్రామ ప్రజలు తక్షణ వైద్య సేవలు పొందడంతో పాటు తమ ఆరోగ్య సమస్యలకు సరైన పరిష్కారాలు పొందగలిగారు.ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు, సమాజ సేవలో ఎన్ఎస్ఎస్ పాత్రను మరోసారి చాటి చెప్పినందుకు గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి , ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ వాలంటీర్లను, వైద్యులను అభినందించారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

రేగొండ మార్చి 28 ప్రభాతవార్త :


ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతురాలి కుటుంబాన్ని పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ శనివారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మైస బిక్షపతి, మైస బాలయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా వారిని పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ పరామర్శించి ఓదార్చారు. మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు బండి శ్రీధర్, పోయాడా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పోరండ్ల వేణు, గొడుగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# బెస్ట్ అవెలబుల్ స్కీమ్ ద్వారా నోటిఫికేషన్ విడుదల చేయాలి

## -దళిత విద్యవంతుల వేదిక

## జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య



**నల్లబెల్లి, మార్చి 28, ప్రభాతవార్త**

బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్ రిజిస్టర్ పోస్టు ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదకు విజ్ఞాపన పత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ అభివృద్ధి శాఖ ఐటీడీఏ ద్వారా ఎస్సీ ఎస్టీ విద్యార్థిని విద్యార్థులకు ఒకటవ తరగతి నుండి నాలుగో తరగతి వరకు డేస్ కాలర్స్ ఐదవ తరగతి నుండి రెసిడెన్షియల్ ప్రవేశాల కోసం బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని జిల్లా కలెక్టర్‌ని వేడుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా క్యాలెండర్‌లో భాగంగా ప్రవేశాల కోసం నోటిఫికేషన్ జారీ చేయాలని విద్యార్థుల యొక్క కులం ఆదాయం నివాసం ధ్రువీకరణ పత్రాల కోసం మండల రెవెన్యూ తాసిల్దార్‌ల కార్యాలయం నుండి సర్టిఫికెట్స్ పొందాలి కాబట్టి నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని నిరుపేద ఎస్సీ ఎస్టీ విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు పరికిరత్నం, కొత్తగట్టు ప్రభాకర్, ఎస్పీఎం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని సందర్శించిన సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్...

## శిథిలావస్థకు చేరిన భవనానికి త్వరలోనే మరమ్మతులు.

## ..దళిత వర్గాల అభ్యున్నతికి పాలకవర్గం కట్టుబడి ఉంది.. ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్



**మహాదేవపూర్, మార్చి 28, ప్రభాతవార్త**

మహాదేవపూర్ మండల కేంద్రంలోని నిరుపయోగంగా ఉన్న ఎస్సీ (షెడ్యూల్ కులాల) కమ్యూనిటీ భవనాన్ని శనివారం గ్రామ సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్ కలిసి సందర్శించారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సర్పంచ్, భవన ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్ మాట్లాడుతూ.. దళిత వర్గాల సామాజిక, సాంస్కృతిక అవసరాల కోసం గతంలో నిర్మించిన ఈ భవనం నిర్వహణ లేక పాడవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. భవనం మరింత శిథిలం కాకుండా తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. త్వరలోనే మైనర్ రిపేరింగ్ పనుల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి, భవనాన్ని పూర్తిస్థాయిలో స్థానిక ప్రజల వినియోగంలోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. పేద వర్గాల సంక్షేమానికి, వారి అభ్యున్నతికి తమ గ్రామ పాలకవర్గం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్ మాట్లాడుతూ.. కమ్యూనిటీ భవనాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత పెరుగుతుందని, త్వరితగతిన ఈ భవనానికి మెరుగులు దిద్ది అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు నల్ల భూగ సమ్మయ్య, గడ్డం స్వామి, పడాల మొగిలి, చీర్లవంచ చంద్రశేఖర్, మహమ్మద్ బిన్ అలీ, దళిత సంఘం సీనియర్ నాయకులు లింగాల రామయ్య, మెరుగు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో సివిల్ సప్లై అధికారుల మెరుపుదాడులు పలువురు హోటళ్ళు మూసుకుని పరార్...

**తల్లాడ, మార్చి 28, ప్రభాతవార్త**

తల్లాడలో సివిల్ సప్లై అధికారులు హోటళ్ళపై దాడులు నిర్వహించగా కొందరు విషయం తెలుసుకుని హోటళ్ళు మూసుకుని పరారయ్యారు. యుద్ధం నేపథ్యంలో గ్యాస్ సిలిండర్లకు బ్లాక్ మార్కెట్‌లో రెండు వేల రూపాయల చొప్పున కొనుగోలు చేస్తున్నారని హోటళ్ళకు గృహాల్లో వాడే సిలిండర్ల ద్వారానూ వంట చేస్తున్నారనే ఆరోపణలు రావడంతో జిల్లా సివిల్ సప్లై అధికారి చందన్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి, 8 సిలిండర్లు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న కొందరు హోటల్ వ్యాపారులు తాళాలు వేసుకుని పరారయ్యారు. డిఎస్ఓ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా గృహాల్లో వాడే గ్యాస్ సిలిండర్లు హోటళ్ళలో వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులు నిరంతరం కొనసాగుతాయని బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్లుఎక్కువ రేట్లకు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# శిక్షణలో నేర్చుకున్న అంశాలు గ్రామపంచాయితీ అభివృద్ధికి దోహదపడాలి



**తల్లాడ, మార్చి 28, ప్రభాతవార్త**

శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామపంచాయితీ గ్రామ సభల్లో ప్రజా సమస్యలకు న్యాయం జరిగేలా చూడాలని ఎంపిడిఓ ఏ. శ్రీధర్ రాజు విజ్ఞప్తి చేశారు. తల్లాడలో గ్రామపంచాయితీ వార్డు సభ్యుల శిక్షణా తరగతులు మొదటి దశ శనివారంతో ముగిసిన నేపథ్యంలో వారికి సర్టిఫికేట్లు, షీల్డులు జనపనార సంచులను ఏఓ ఎండి. తాజుద్దీన్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామపంచాయితీల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వార్డు సభ్యులకు పంచాయితీ రాజ్ యాక్ట్ అమలుపై ఐదు రోజుల పాటు వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ వార్డు సభ్యులకు పది రోజుల పాటు శిక్షణ ఇవ్వడం మంచి పరిణామం అని, ప్రతి సభ్యుడు కూడా శిక్షణలో నేర్చుకున్న అంశాలను పంచాయితీ అభివృద్ధిలో కీలకంగా మారేలా ఉపయోగపడాలన్నారు. అయితే వేసవిలో తాగు నీటి ఎద్దడి నివారణకు ప్రజాప్రతినిధులు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు, ప్రత్యేక శిక్షకుడు జొన్నలగడ్డ పరశురాం, తల్లాడ పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు పాల్గొన్నారు.

# పోలీస్ పహరాతో గ్యాస్ సిలిండర్లు పంపిణి




**తల్లాడ, మార్చి 28, ప్రభాతవార్త**

స్థానిక హెచ్‌పి గ్యాస్ గోడౌన్ వద్ద పోలీస్ పహారాతో సిలిండర్ల పంపిణీ జరిగింది. ఉదయం నుండి సాయంత్రం వరకు వినియోగదారులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా, సిలిండర్ ముందు బుక్ చేసుకున్న వారికే పంపిణీ చేస్తామని డీలర్లు స్పష్టం చేయగా కొందరికి ఓటిపిలు వచ్చాయని వాగ్వివాదానికి దిగుతున్నారు. ఈ సందర్భంగా కొందరు ఈకేవైసి చేయించుకోకపోవడంతో సిలిండర్ల పంపిణిలో జాప్యం ఏర్పడింది. ఏది ఏమైనా గ్యాస్ సిలిండర్ల పంపిణీ వివాదంగా మారుతోంది. ఈ సందర్భంగా ఈకేవైసి లేకపోయినా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి కోరారు.

# కస్తూర్బా పాఠశాలలో వైద్యశిబిరం



**బచ్చన్నపేట, మార్చి 28 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రవైద్యుల ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 160మంది విద్యార్థులు శిబిరంలో పాల్గొనగా, ఆరోగ్య సమస్యలు ఉన్న 30మందికి పరీక్షలు నిర్వహించి, 17మందికి రక్తపరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీటిని వేడిచేసి చల్లార్చి, వడపోసి త్రాగాలని సూచించారు. జ్వరం, తలనొప్పి వంటి ఇబ్బందులు ఉన్నప్పుడు వెంటనే వార్డెన్ గాని, వైద్య సిబ్బంది గానీ తెలియజేయాలని సూచించారు. ప్రతీఒక్కరు వ్యక్తిగత శుభ్రతను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌గీత, వైద్యులు ఆర్‌బిఎస్‌కె డాక్టర్ అశోక్, కృపాకర్, డెంటిస్ట్ డాక్టర్ ప్రసన్న కృష్ణ, ఆప్తమలాజిస్ట్ డాక్టర్ సృజన్, శౌరిల్, ఎస్‌వో, టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స శిబిరం



**నెక్కొండ, మార్చి 28, ప్రభాతవార్త**

నెక్కొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.లో డాక్టర్ రాహేల తన్వీర్,డాక్టర్ సుమన్ ఆధ్వర్యంలో పురుషులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డీప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో ప్రకాష్ సర్జన్(ఎన్ఎస్‌వీ) కృష్ణారావు, డాక్టర్ విజయ్ కుమార్, పీవోఎంహెచ్ఎన్ డాక్టర్ అర్చన, అలంకానిపేట మెడికల్ ఆఫీసర్ డా.రాహుల్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా 11 మంది పురుషులకు శస్త్ర చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్. వరమ్మ , హెల్త్ అసిస్టెంట్ రవిచందర్ రెడ్డి, స్టాఫ్ నర్స్ అర్చన, భాస్కర్, ల్యాబ్ టెక్నీషియన్ మల్లేశం,తివిల్బీ సరిత, రజిత, స్వప్న,బాబు, శ్రీకాంత్ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారికి నివాళ్లర్పించిన టిపిసిసి సభ్యులు




**నెక్కొండ, మార్చి 28, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం పత్తిపాక తండాకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బానోతు గోపి మనవరాలు బానోతు స్నితిక అనారోగ్యంతో మృతి చెందగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయనతో పాటు నెక్కొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్ నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ బోడ శ్రీకాంత్ నెక్కొండ తండా సర్పంచ్ బానోతు రవి ప్రవీణ్ ఉసిల్లపాటి రాజు బొల్లబోయిన రమేష్ సురేష్ విజయ్ మహేందర్ తదితరులు ఉన్నారు.

# ఫిట్‌నెస్ ఫీజుల పెంపు

## ఆందోళనలో లారీ యజమానులు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాత వార్త.** వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఫీజులను భారీగా పెంచడంపై ములుగు జిల్లా లారీ యజమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న ఫీజులతో పోలిస్తే కొత్తగా విధించిన రుసుములు లారీ యజమానులకు ఆర్థికంగా మరింత భారం అయ్యేలా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం 15 సంవత్సరాలు పూర్తయిన వాహనాలకు ఫిట్‌నెస్ రీన్యువల్ ఫీజును ఒక్కసారిగా ..1,000 నుంచి ..30,000 వరకు పెంచడం అన్యాయమని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే డీజిల్ ధరలు, టోల్ గేట్లు, ఇన్సూరెన్స్ ఖర్చులు పెరగడంతో లారీ యజమానులు కిస్తీలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక


MULUGU DISTRICT LORRY OWNERS WELFARE ASSOCIATION



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ల ఆధారంగా ఈ పెంపు అమలులోకి వచ్చినప్పటికీ, దీనివల్ల చిన్న, మధ్య తరగతి ట్రాన్స్‌పోర్ట్ యజమానులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించి, ఫిట్‌నెస్ ఫీజులను తగ్గించాలని జిల్లా రవాణా శాఖ అధికారిని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా లారీ యజమానులు ఆందోళనకు దిగే అవకాశముందని హెచ్చరించారు. ఈ క్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారికి ఫిట్నెస్ చార్జీల పెంపుదలపై లారీ యజమాలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులపై వినతి పత్రం అందజేశారు.

# రైస్ మిల్లర్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

- రైస్ మిల్లర్స్ ములుగు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ విజ్ఞప్తి.
- కలెక్టర్ సమక్షంలో రైస్ మిల్లర్ల సమస్యలపై చర్చ.
- సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్.
- ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి చేతుల మీదుగా "పరాభవ నామ" సంవత్సర నూతన డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా రైస్అ సోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమం అనంతరం బాదం ప్రవీణ్ కలెక్టర్‌ను కలిసి రైస్ మిల్లర్స్ ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా మిల్లింగ్, ధాన్యం కొనుగోలు, చెల్లింపుల ఆలస్యం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై స్పందించిన కలెక్టర్ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని సానుకూలంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

## భూక్య జంపన్న,బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు




**ములుగు ప్రభాత వార్త,** పోలీసుల దాడిని ఖండించిన జంపన్న. శాంతియుత నిరసనపై తోపులాట ఆరోపణ. గాయపడిన ఆశా వర్కర్లపై ఆవేదన. హామీలు వెంటనే అమలు చేయాలంటూ భూక్య జంపన్న డిమాండ్. ములుగు ప్రభాత వార్త, ఆశా వర్కర్లపై పోలీసుల తోపులాట ఘటనను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న తీవ్రంగా ఖండించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన ఈ ఘటనలో మహిళలపై దాడి చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల కనీస వేతనం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన



తెలుపుతున్న ఆశా వర్కర్లపై పోలీసులు అధికంగా ప్రవర్తించడం తగదని అన్నారు. ఈ ఘటనలో పలువురు ఆశా వర్కర్లు గాయపడడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని జంపన్న హెచ్చరించారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందించాలి

**.తుమ్మల వెంకటరెడ్డి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి**

**ఏప్రిల్2న తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** 2025 ఏప్రిల్ 7న కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న రైతాంగానికి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. గత రబీ సీజన్లో 2025 ఏప్రిల్ 7న పడిన వడగండ్ల వానకు మండలంలో వేలాది ఎకరాల పంట దెబ్బతిన్నది అంతకు ముందు మండలంలో పడిన వడగండ్ల వానకు




కర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వందలాది ఎకరాలు దెబ్బతిన్నవి జిల్లాలో ఏప్రిల్ మే నెలలో దాదాపు 5 వేల ఎకరాల దాకా వడగండ్ల వానకు పంట నష్టం యాభై నుంచి 80 శాతం వరకు జరిగింది రైతు సంఘం ఆందోళన ఫలితంగా అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేసినారు. ప్రభుత్వం కూడా పంట నష్టపోయిన రైతుల్ని ఆదుకుంటామని ఎకరాకు పదివేలు ఇస్తామని ప్రకటించి ములుగు జిల్లాకు ఐదు కోట్ల 72 లక్షలు విడుదల చేసినట్టు అధికారులు ప్రకటించి సంవత్సరం గా వస్తున్న రైతుల ఖాతాలలో జమ చేయలేదు. ఇప్పటికే రైతు సంఘం ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ఆందోళ న కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదు రైతులు ఆరుగాలం కష్టపడి ఎకరాకు 30 వేల రూపాయల ఖర్చు పెట్టి పెట్టిన పెట్టుబడులు రాకుండా నష్టపోయి ఉంటే ప్రభుత్వం ఈ నిధులు పక్కదారి పట్టించి రైతులను మోసం చేస్తున్నది ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ఐదు కోట్ల 72 లక్షలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ములుగు వార్త

# క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం జిల్లా స్థాయి పోటీలు

**మార్చి 31న నిర్వహణ అర్హత కలిగిన విద్యార్థులు హాజరు కావాలి**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో నాలుగో తరగతి ప్రవేశాల కోసం 2026–27 విద్యా సంవత్సరానికి జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి. రామ్ మోహన్ తెలిపారు. హాకీంపేట, ఆదిలాబాద్, కరీంనగర్ ప్రాంతాల్లోని క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఈ పోటీలు మార్చి 31న ములుగు జిల్లాలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించబడతాయి. ఈ పరీక్షల్లో ఎత్తు, బరువు, 30 మీటర్ల పరుగు (ప్రారంభ వేగంతో), నిలబడి దూకుడు, బరువు బంతి విసిరే పరీక్ష, 800 మీటర్ల పరుగు వంటి అంశాల ఆధారంగా ప్రతిభను అంచనా వేస్తారు. ఇందులో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి ఎంపికలకు పంపిస్తారు. నాలుగో తరగతి ప్రవేశానికి 2017 సెప్టెంబర్ 1 నుండి 2018 ఆగస్టు 31 మధ్య జన్మించిన విద్యార్థులు మాత్రమే అర్హులు. ముందుగా నమోదు చేసుకున్న వారు కావాలని అధికారులు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు అవసరమైన పత్రాలతో ములుగు జాకారం మైదానంలోని సామాజిక సంక్షేమ బాలుర వసతి గృహ ప్రాంగణంలో నిర్వహించే పోటీలకు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాల కోసం జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

# భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా పూజారి సురేందర్ బాబు



**మంగపేట మార్చి28, ప్రభాత వార్త.** మంగపేట మండలం తిమ్మంపేటకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబుని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి గాంచిన భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ పాలక సభ్యులు గా నియమించారు. కాంగ్రెస్ పార్టీనీ నమ్ముకున్న ప్రతి ఒక్క కార్యకర్తను సమయం వచ్చినప్పుడు కచ్చితంగా అధిష్టానం మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడకుల అశోకన్న తగిన గుర్తింపు ఇస్తారు అని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చి నందుకు గాను మన ఆడబిడ్డ మంత్రి సీతక్కకి, జిల్లా అధ్యక్షులు పైడకుల అశోకన్నకి కు అదే విధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జయరామ్ రెడ్డికి మండల కమిటీ కు నా కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీలో చిన్నారులకు అన్నప్రాసన

**చిట్యాల మార్చి 28, ప్రభాతవార్త :** చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం చిన్నారులకు సామూహిక అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచి రేగులగడ్డ స్వామి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. అనంతరం మొదటి ఆరు నెలల పాటు తల్లిపాల ప్రాముఖ్యత, బిడ్డకు 6 నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహార అవసరంపై తల్లులు, గర్భిణు లకు అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు ఆర్. సైదమ్మ, జె. నవనీత ధనమ్మ, శాంతి అనురాధ, విజయలక్ష్మి, సుకన్య పాల్గొన్నారు

# గిరిజన చట్టాలను అడ్డం పెట్టుకొని బెదిరింపులకు, వసూళ్లకు, పాల్పడుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు

తెలంగాణ అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు

బాసారికాని హరికృష్ణ



**మంగపేట మార్చి28, ప్రభాత వార్త.** గిరిజన చట్టాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొప్ప వీరయ్య అవినీతి, అక్రమాలు, బ్లాక్మెయిల్ కి పాల్పడుతున్నారని జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్. తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్, డివిజన్ అధ్యక్షులు బాసారికాని హరికృష్ణ హాజరైన మాట్లాడుతూ మంగపేట మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయినా గొప్ప వీరయ్య అనే వ్యక్తి పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ప్రభుత్వం నుండి నెల నెల జీతాలు తీసుకుంటూ, విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా పేద విద్యార్థులకు మోసం చేస్తూ, ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయకుండా, గిరిజన చట్టాల పేరుతో, గిరిజనేతరులను భయ భ్రాంతులకు గురిచేస్తూ, గిరిజనులు, గిరిజనేతరులు అన్నదమ్ములవలే కలిసి ఉంటుంటే, అమాయక గిరిజనులను, గిరిజనేతరుల మీదికి ఎగదోస్తూ ప్రశాంతంగా ఉన్న మంగపేట మండలాన్ని గిరిజన, గిరిజనేతరుల మధ్య వైషమ్యాలను సృష్టిస్తున్నాడు. మంగపేట మండల అభివృద్ధికి అడ్డుపడుతూ,పేద దళితులు, బడుగు, బలహీన వర్గాల వారు, మైనార్టీలు, కష్టపడి సంపాదించుకున్న, ఇండ్లు, ఇళ్ల స్థలాలను గిరిజన చట్టాల పేరుతో గొడవలు సృష్టిస్తూ, అక్రమ వసూళ్లకు పాల్పడు తున్నాడు. ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే, అధికారులను గిరిజన చట్టాల పేరుతో బెదిరిస్తూ ఆక్రమిస్తూ ప్రభుత్వ స్థలాలలో కంచె ఏర్పాటు చేస్తున్నాడు. మంగపేట మండల కేంద్రంలో బస్టాండ్ ప్రక్కన గొప్ప వీరయ్య ఆక్రమించుకున్న స్థలాన్ని ప్రభుత్వ లైబ్రరీ కీ కేటాయించాలి. పేద గిరిజనులకు ఎటువంటి ఇంటి స్థలాలు గాని న్యాయం గాని చేయకుండా తను మాత్రం ఇసుక దందాలు, అక్రమ వసూళ్లు చేస్తూ కోట్లకు పడగలు ఎత్తుతున్నాడు. తన స్వార్థ ప్రయోజనాల కోసం గిరిజన చట్టాలను వాడు కుంటున్నాడు. ఇతని ఆగడాలకు ఇంటి స్థలాల, ఇండ్లు కట్టుకునే బాధితులు లబోదిబో అంటున్నారు. గొప్ప వీరయ్య ను ఇక్కడ నుండి పంపించి మంగపేట మండల ప్రజలను కాపాడాలని, ప్రభుత్వ అధికారులను, రాజకీయ నాయకులను కోరడం జరుగుతుంది. లేని యెడల ప్రజలే తగిన బుద్ధి చెపుతారని హెచ్చరిస్తునాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రయ్య, మండల నాయకులు దాసరి ఎల్లన్న,బోడ బొర్రయ్య, జాడి సంభా శివరావు,బూర్గుల సతీష్,గోమాసు లక్ష్మినారాయణ, కమలాపురం గ్రామ అధ్యక్షులు దాసరి బుజ్జి తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు దుర్గం శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ శివయ్య, దుర్గం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

# నేటి ఉద్యమ కారుల సమావేశాన్నీ జయప్రదం చేయండి

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::**



తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం (గిగినీ) ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం లో నేడు ఏర్పాటు చేయనున్న అత్యవసర సమావేశాన్ని జిల్లా లోని అన్ని మండలాలకు చెందిన ఉద్యమకారులు జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఇప్పటి వరకు నాన్చుడు ధోరణి అవలంబిస్తుందని అన్నారు. రాష్ట్రంలో , జిల్లాలో ఏర్పడ్డ కొన్ని ప్రత్యేక పరిస్థితులను దృష్టి లో పెట్టుకొని జిల్లాలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి అతిథులుగా రాష్ట్ర ,ఉమ్మడి జిల్లా నాయకులు హాజరు కానున్నారని భద్రయ్య తెలిపారు. జిల్లా లోని జిల్లా కమిటీ బాధ్యులు, ముఖ్యనాయకులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు, గ్రామ కమిటీ అధ్యక్ష , కార్యదర్శులు సీనియర్ ఉద్యమ కారులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# ఉచితంగా కంటి పరీక్షలు కళ్లద్దాలు

సోమవారం నాడు నిర్వహించే ఐ క్యాంపు ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి పసర ఎస్.ఐ. తాజుద్దీన్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలోని పసర గ్రామంలో సామ శ్రీకాంత్ రెడ్డి గార్డెన్ లో ఈనెల 30 సోమవారం నాడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నేత్ర వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు ఇవ్వబడతాయని పసర పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. ఎస్.కె. తాజుద్దీన్ అన్నారు. ఐ. క్యాంపు నిర్వహిస్తున్నామని, ఎస్. ఎస్.గార్డెన్ ను ఎస్. ఐ. సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ.తాజుద్దీన్ మాట్లాడుతూ, ఈనెల 30వ తేదీ సోమవారం నాడు, కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే ప్రధానంగా రహదారి ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని, ఆటో, ట్రాక్టర్, లారీ డ్రైవర్లకు అలాగే నిరంతరం మండలంలో ఉన్న యువత సెల్ఫోన్లను చూస్తూ కంటి చూపు తగ్గిన వారికి ఈ క్యాంపు అనూహ్యంగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రమాదాల నివారణ కొరకు జిల్లా ఎస్. పి. సుధీర్ కేకన్, డి.ఎస్.పి కిషోర్ సీ.ఐ.దయాకర్ ల ఆదేశానుసారం మరియు ప్రోత్సాహంతో ఈ క్యాంపును నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మండల ప్రజలందరూ తాము కల్పిస్తున్న ఈ ఐ క్యాంపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటి చూపును మెరుగుపరచుకొని ప్రమాదాల నివారణకు సహకరిస్తారని ఆశిస్తున్నాను అన్నారు. సమావారం అందరికీ చేరవేసి అర్హులైన వారందరూ ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలనిపసర ఎస్సై అన్నారు.

# రామప్ప దేవాలయంను సందర్శించిన ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసచార్య

**వెంకటాపూర్( రామప్ప) ప్రభాతవార్త ::**



మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని శనివారం ప్రముఖ కవి ధర్బశయనం శ్రీనివాసచార్య కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు తీర్థప్రసాదాలు అందజేశారు. రామప్ప చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అద్భుతమని, కాకతీయుల టెక్నాలజీకి రామప్ప ఆలయం నిదర్శనం అని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# పసర పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



పసర 163 వ జాతీయ రహదారి సమీపంలో పరిధిలో పక్కకు ఉన్న బస్టాండ్ ఆవరణలో సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ సంజన రెడ్డి, ఎస్. ఐ . ఎస్.కె తాజుద్దీన్ లు శనివారం పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభి వృద్ధి శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమలత మాట్లాడుతూ, నిరంతరం అత్యంత రద్దీగా ఉండే పసర బస్టాండ్ వద్ద ప్రయాణికులకు బాటసారిలకు వేసవికాలంలో దాహార్తి తీర్చేందుకు, ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు ప్రయాణికులు వాహనదారులు పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు సభ్యురాలు వనజ, ట్రైని ఎస్.ఐ. పుట్ట సతీష్, మరియు సిబ్బంది, పసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉల్లాస్ పరీక్షల నిర్వహణపై శిక్ష

ప్రభాతవార్త వాజేడు



నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ ( ఎన్ ఐ ఓ యస్ ) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉల్లాస్ పరీక్షల నిర్వహణపై గ్రామ స్థాయి వి వో లకు శిక్షణ కార్యక్రమం శనివారం వాజేడు మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు. ఆదివారం జరగబోయే ఉల్లాస్ పరీక్షల నిర్వహణ విధానం గురించి ఒక రోజు శిక్షణను రిసోర్స్ పర్సన్ పెరె జానకరావు గారు అందించారు.ఈ సందర్భంగా వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం (ఉల్లాస్ ) ద్వారా 15 సంవత్సరాల పైబడిన, చదువు మధ్యలో మానేసిన నిరక్షరాస్యులు మరియు వయోజనులకు అక్షరాస్యత కల్పించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రాథమిక అక్షరాస్యతతో పాటు సంఖ్యాజ్ఞానం, జీవన నైపుణ్యాలు, ప్రాథమిక విద్య మరియు వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, తమ విద్యను కొనసాగించుకునే అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సెర్ప్ మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సతీష్ కుమార్ , కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (సి సి లు ) మరియు గ్రామ వి వో సభ్యులు పాల్గొన్నారు. ఆదివారం 27 సెంటర్స్ లో ఎగ్జామ్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ఈనెల 30న పసర పంచాయతీ తై బజారు సంత వేలం

## సర్పంచ్ భూక్య సుమల



**గోవిందరావుపే ట ప్రభాతవార్త.** ఈనెల 30 సోమవారం నాడు, పసర గ్రామ పంచాయతీ కార్యాలయంలో తైబజారు మరియు సంత వేలం జరుగుతుందని పంచాయతీ సర్పంచ్ భూక్య సుమలత తెలిపారు. నివారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచి సుమలత మాట్లాడుతూ, 01/04/2026 నుండి 30/03/2027 వరకు టై బజార్ మరియు సంత కు సంబంధించిన వేలం నిర్వహిస్తామని అన్నారు. పాల్గొనదలచిన వారు పంచాయతీ నిబంధనల ప్రకారం ఈ నెల 30న ఉదయం 11 గంటలకు షెడ్యూల్ ఫామ్ తీసుకొని సాయంత్రం మూడు గంటల లోపు సమర్పించాలి. షరతులు నిబంధనలు తో కూడిన పూర్తి వివరాలకు గ్రామపంచాయతీలో సంప్రదించాలని సూచించారు.

# సమగ్ర భూ రీసర్వే పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వర్ధన్నపేట/మార్చి 28 ప్రభాత వార్త**



రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాల పరిష్కారం , యాజమాన్య హక్కుల స్పష్టత కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ రీసర్వే (నక్ష) పనులను నిర్ణీత గడువులోగా, అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని భవాని కుంట తండాలో జరుగుతున్న సర్వే పనులను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్వయంగా పంట పొలాల్లో పర్యటించి, భూముల హద్దులు, కొలతలు రికార్డుల నమోదు ప్రక్రియను తనిఖీ చేశారు. అత్యాధునిక సాంకేతికతో సర్వే ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జియో కోఆర్డినేట్లు, డ్రోన్ సర్వే, మ్యాపింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతను వినియోగించాలని సూచించారు. పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఈ సర్వే ద్వారా భూముల హద్దులను ఖచ్చితత్వంతో నిర్ధారించాలని, తద్వారా భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**సర్వే పురోగతిపై సమీక్ష**

అనంతరం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ సర్వే గణాంకాలను వెల్లడించారు. వ్యవసాయ భూమి 10,240 ఎకరాలు 6,379 ఎకరాలు ఇండ్లు/నివాస స్థలాలు 4,652 4,652 (100!!)సర్వే బ్లాకులు 158 బ్లాకులు 102 బ్లాకులుగా మున్సిపాలిటీ పరిధిలోని నివాస గృహాల సర్వే వంద శాతం పూర్తయినందుకు అధికారులను అభినందించిన కలెక్టర్, మిగిలి ఉన్న వ్యవసాయ భూములు, బ్లాకుల సర్వేను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, భూముల కొలతల శాఖ అధికారి శ్రీనివాసులు, ఆర్డీవో సుమ, తహసిల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్ తదితర అధికారులు సర్వే బృంద సభ్యులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త



## సాదా బైనామా,రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ సిటి మార్చి28 ప్రభాతవార్త**



జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా ఫైళ్లు, ఇతర రెవెన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డీవోలు, తహసీల్దార్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలు, ముఖ్యంగా సాదా బైనామా సంబంధిత ఫైళ్ల పురోగతిపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమయానుకూలంగా సేవలు అందించాలని సూచించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్(రెవెన్యూ) జి. సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి ్మ, ఆర్డీవోలు వరంగల్ సుమ, నర్సంపేట ఉమారాణి, సంబంధిత మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## మాట నిలుపుకున్న ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

### ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి రూ. 2.50 లక్షల విరాళం అందజేత

**వర్ధన్నపేట/మార్చి 28 ప్రభాత వార్త**



వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6వ వార్డులోని ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 5 లక్షలు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీని నెరవేరుస్తూ శనివారం తొలి విడతగా రూ. 2.50 లక్షల నగదును స్థానిక నాయకులు అందజేశారు. మొత్తం రూ. 5 లక్షల హామీలో భాగంగా, నేడు రూ. 2.50 లక్షల నగదును తండా పెద్దల సమక్షంలో అందజేశారు. మిగిలిన రూ. 2.50 లక్షలను వచ్చే శనివారం లోపు పూర్తిస్థాయిలో అందజేస్తామని నాయకులు స్పష్టం చేశారు. తమ కోరికను మన్నించి ఆలయ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే నాగరాజు తండా ప్రజలు భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాలోత్ దేవేందర్ నాయక్ మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ పి.ఏ.సి.ఎస్ మాజీ ఛైర్మన్ రాజేష్ ఖన్నా, యూత్ మండల అధ్యక్షుడు ప్రతి భాను ప్రసాద్, ఆంగోత్ లచ్చిరాం నాయక్, ఆంగోత్ శ్రీధర్ నాయక్ , మాజీ ఉప సర్పంచ్ అంగోత్ నరసింహ నాయక్, బూత్ ప్రెసిడెంట్ ఆంగోత్ రాజేందర్ నాయక్, యూత్ ప్రెసిడెంట్ ఆంగోత్ వెంకన్న నాయక్, మాలోత్ మోగిలీ నాయక్, కృష్ణ, భోజా, యాక, రవి, చందూలాల్, నాను నాయక్, భుక్య వెంకన్న నాయక్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

**వర్ధన్నపేట / మార్చి 28 ప్రభాత వా**



వర్ధన్నపేట నియోజకవర్గ యువ నాయకులు మరుపట్ల ప్రశాంత్ జన్మదిన వేడుకలు నిర్వహించారు యువకులు యువ నాయకుడు ప్రశాంత్ ఆడంబరాలకు దూరంగా, సేవా దృక్పథంతో తన పుట్టినరోజును జరుపుకోవాలనే ఉద్దేశంతో వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష ్యమని, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దిలీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవాదృక్పథం ఉంటేనే సమాజం అభివృద్ధి

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 28 ప్రభాతవార్త :**

మనిషికి సేవాధృక్పథం ఉండాలని అది ఉంటేనే సమాజం అనేది అభివృద్ధి జరుగుతుందని స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొ. వెంకయ్య తెలిపారు. శనివారం కేయూ వరంగల్ ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొ. వెంకయ్య మాట్లాడుతూ మనిషికి సేవాధృక్పథం ఉండాలని అది ఉంటేనే సమాజం అనేది అభివృద్ధి జరుగుతుందని, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపే డ్రగ్స్ కావచ్చున్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు టీషర్ట్స్ ప్రధానం చేసినట్లు డాక్టర్ కుమార్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ కేయూ కోఆర్డినేటర్ ఈసం నారాయణ పాల్గొనిఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజానికి సహాయ కారిగా ఉండాలని క్యాప్స్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో స్టాఫ్ అసిస్టెంట్ ప్రొ. కిరణ్‌కుమార్‌గౌడ్, ప్రిన్సిపాల్ డా. భాస్కర్, గ్రౌండ్స్ మెన్ రామనాథ్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అంగన్వాడీలు కీలకం

**వర్ధన్నపేట ప్రభాతవార్త**



మండలం ఇల్లంద గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సత్యాశారదా ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కి వచ్చే పిల్లలను తిరిగి ప్రభుత్వ పాఠశాలలో చేరేలా ప్రతి అంగన్వాడీ కృషి చెయ్యాలని ఆరోగ్య పోషన్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రజలకు అందించే వివిధ సేవలు, పథకాల గురించి ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడీ సేవల గురించి, చిన్నారుల ఆరోగ్యం, పౌష్టికాహారం గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన టీచర్లు మంచి విద్యను అందిస్తున్నారని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విధంగా తల్లిదండ్రులు ముందుకు రావాలని తెలియజేశారు. పోషకాహార అభియాన్ అందిస్తున్న పోషకాలతో కూడిన ఫుడ్ ని పిల్లలకు అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డి. డబ్ల్యూ. ఓ రాజమణి, సి. డి. పి. ఓ డెబోర, ఐసీడీసీ సూపర్వజర్స్ చంద్రకళ, లలిత, మాధవి లత, రేవతి, మోనిక, ఎంపిడిఓ వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు ,రంగయ్య, కృష్ణ, గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య, ఉప సర్పంచ్ బొచ్చు జ్యోతి, అంగన్వాడీలు బేతి మాధవి, మల్లెపాక భాగ్యలక్ష్మి ్మ, నేరెల్లి భారతి, హెల్పర్స్ కవిత, సుజాత, జయ, విమల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కాలువలో దూకి తల్లి, కుమారుడు ఆత్మహత్య

**వర్ధన్నపేట/మార్చి 28 ప్రభాత వార్త**



వర్ధన్న పేట మండలంలో తీవ్ర విషాదం చోటుచేసు కుంది. మూడేళ్ల పసికందుతో సహా ఓ తల్లి ఎస్సారెస్పీ కాలువలోకి దూకి బలవన్మ రణానికి పాల్పడింది. ఈ హృదయవిదారక ఘటన శనివారం మండల పరిధిలోని కట్రియాల గ్రామ శివారులో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కట్రియాల గ్రామానికి చెందిన కామిండ్ల కళ్యాణి (30) తన మూడేళ్ల కుమారుడు శ్రేష్యాన్స్ తో కలిసి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువలో దూకింది. కాలువలో నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో ఇద్దరూ నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళ్తే కళ్యాణికి నాలుగేళ్ల క్రితం జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలానికి చెందిన కామిండ్ల హరీష్‌తో వివాహం జరిగింది. హరీష్ ప్రస్తుతం మామునూరు బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లీకొడుకుల మృతితో కట్రియాల గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి. అల్లారుముద్దుగా పెరగాల్సిన చిన్నారి, నిండు నూరేళ్లు జీవించాల్సిన తల్లి ఇలా అర్థాంతరంగా తనువు చాలించడంతో బంధువుల రోదనలు మిన్నంటాయి. కాగా, కళ్యాణి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మండలంలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు తనిఖీలు

**- "వార్త" కథనానికి స్పందన**

**- గడువు దాటిన కూల్‌డ్రింక్స్ సీజ్**

**బచ్చన్నపేట, మార్చి 28 ప్రభాతవార్త :**

" కాలం చెల్లిన కూల్ డ్రింక్స్... ప్రజల ప్రాణాలతో చెలగాటం " అనే శీర్శికన "వార్త జాతీయ దినపత్రిక " లో శనివారం ప్రచురితమైన







కాలంచెల్లిన కూల్‌డ్రింక్స్.. ప్రజల ప్రాణాలతో చెలగాట

కథనానికి స్పందించిన ఫుడ్‌సెఫ్టీ జిల్లా అధికారి బచ్చన్నపేట మండలవ్యాప్తంగా శనివారం తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా బచ్చన్నపేట మండలకేంద్రంలోని పలుహోటళ్లలో, సూపర్ మార్కెట్లలో ఫుడ్సేఫ్టీ జిల్లా అధికారి చుక్కల వికీల్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా గడువు దాటిన కూల్ డ్రింక్స్ గుర్తించి సీజ్‌చేశారు. అదేవిధంగా పరిశుభ్రత సరిగా పాటించని వారికి నోటీసులు అందజేశారు. అలాగే ఆహారపదార్థాల తయారీలో వాడుతున్న నిషేధించబడిన రంగులు, గడువుముగిసిన ఉత్పత్తులను పారవేశారు. ఇలాగే కొనసాగితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆహార పదార్థాలను విక్రయించే వ్యాపారస్థులు ఫుడ్‌సేఫ్టీ లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. లైసెన్స్ లేనివారికి భారీమొత్తంలో జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 1508కేసుల పరిష్కారం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ**

**జనగామ టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :**

జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం ద్వారా మొత్తం 1508కేసులు పరిష్కారమైనట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ తెలియచేశారు. జాతీయ న్యాయసేవాధికారి సంస్థ న్యూఢిల్లీ, హైదరాబాద్ న్యాయసేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని అన్ని కోర్టులలో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. లోక్ అదాలత్‌లో రాజీకి పడదగ్గ క్రిమినల్, సివిల్ కేసులతోపాటు కుటుంబ తగాదా, డబ్బురికవరీకి చెందినవి, మోటార్ వెహికిల్, యాక్సిడెంట్,



చిట్‌ఫండ్, ఎలక్ట్రిసిటి కేసులతోపాటు చెక్‌బౌన్స్ కేసులు ఇతర కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా జాతీయ లోక్ అదాలత్ ద్వారా సివిల్‌కేసులు 165 పరిష్కరించగా, రూ.1,07,55,000లు అందించగా, క్రిమినల్ కేసులు 770 పరిష్కరించగా రూ.38,43,150లు అందించినట్లు, ప్రిలిటిగేషన్ కేసులు 573పరిష్కరించగా రూ.44,87,498లు అందించడం జరిగిందని, మొత్తం 1508కేసులు పరిష్కరించగా అందుకుగాను రూ.1,90,85,648లు జాతీయ లోక్ అదాలత్‌లో కక్షి దారులకు అందించడం జరిగిందన్నారు. లోక్ అదాలత్‌లో మొదటిబెంచ్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ, బెంచ్ మెంబర్‌గా న్యాయవాది కె.సునిత రాణి, రెండవ బెంచ్‌లో సీనియర్ సివిల్‌జడ్జి ఈ.సుచరిత, బెంచ్ మెంబర్‌గా న్యాయవాది బి.స్వప్న, మూడవ బెంచ్‌కు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.శశి, బెంచ్ మెంబర్‌గా న్యాయవాది కె.పుష్ప ఉన్నారు. నాల్గవ బెంచ్ లో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సందీప్, బెంచ్ మెంబర్‌గా న్యాయవాది ఇట్టబోయిన జోష్న పాల్గొన్నారు.

# చిన్నారులను తీర్చిదిద్దే బాధ్యత టీచర్లపైనే ఉంది

**దేవరుప్పుల, మార్చి 28 ప్రభాతవార్త :**

అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను తీర్చిదిద్దే బాధ్యత టీచర్లపైనే ఉందని దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామసర్పంచ్ బస్వ ఏలేంద్ర అన్నారు. ఈ సిఈసీ డే, ఆరోగ్య దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టి బుడిబుడి అడుగులు వేయడంతోనే పాఠశాల అనే పేరుతో మొదటగా అంగన్వాడి కేంద్రానికి వెళ్తున్నారన్నారు.



చిన్నారులను క్రమశిక్షణతో తీర్చిదిద్దాల్సిన అవసరం చాలా ఉందన్నారు. చిన్నారులకు ఆటపాటలతో చక్కటి విద్యను అందించాలని ఆమె కోరారు. అదేవిధంగా గర్భిణి, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. కడుపులో ఉన్న బిడ్డ ఎదుగుదల కోసం తల్లికి పోషక విలువలు కూడిన ఆహారం అందించాలని, బిడ్డ పుట్టగానే ముర్రుపాలు తాగిస్తే బిడ్డ ఆరోగ్యం, మానసిక స్థితి, ఎదుగుదల బాగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూరాకుల కుమార్, పాఠశాల హెడ్మాస్టర్ పద్మ, అంగన్వాడి టీచర్లు పానుగంటి అన్నపూర్ణ, పెండెం సువర్ణ, పైండ్ల యాకమ్మ, వార్డు సభ్యులు, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలియచేశారు. శనివారం, జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోగల జెడ్పీఎస్ఎస్, అలాగే అదే మండలంలోని ఛాగల్ గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు. పరీక్షకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారని సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షకేంద్రంలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, ఇతర మౌలిక వసతులు, ఆరోగ్య శిబిరం వంటి వాటి గురించి ఆరాతీశారు. ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని, పరీక్ష పూర్తైన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత



అధికారులకు సూచించారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## శ్రీసాయికృష్ణ నర్సింగ్‌హోంలో యురాలజీ వైద్యసేవలు

**- ఆరోగ్యశ్రీ పథకం ద్వారా సేవలు ప్రారంభం**

**- డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లాలో మూత్రపిండ రోగుల పాలిట వరంగా జనగామ జిల్లాకేంద్రంలోని శ్రీ సాయికృష్ణ నర్సింగ్‌హోంలో ఆరోగ్యశ్రీ యురాలజీ వైద్యసేవలు ప్రారంభమైనట్లు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ తెలిపారు. ఈసందర్భంగా శనివారం జనగామలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మొదటిసారిగా యురాలజీ వైద్యసేవలు ప్రారంభించడం జరిగిందని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మొదటిసారిగా ఈ సేవలను అందుబాటులోకి తీసుకవచ్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా జనగామ మండలం చీటకోడూరు గ్రామానికి చెందిన పులుసుల రామచంద్రయ్య (67) కొన్నిసంవత్సరాలుగా యురినరీ బ్లాడర్ స్టోన్ వ్యాధితు బాధపడుతున్నారని, ఈ క్రమంలో జనగామ జిల్లాలో ఆరోగ్యశ్రీ యురాలజీ ద్వారా మొట్టమొదటిసారిగా ఉచిత కిడ్ని రాయి సంబంధిత శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. కాగా, శస్త్ర చికిత్సలో డాక్టర్ నిశాంత్, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ సర్జన్‌లుగా, అనస్థిషియా విభాగంలో డాక్టర్ రఘుబృందం సహకారంతో సిస్టోలిథోట్రిప్సీ విధానంలో నిర్వహించినట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు సులభంగా, ప్రభుత్వ పథకం ఆరోగ్యశ్రీ ద్వారా ఖర్చులేకుండా మెరుగైన వైద్యసేవలు అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సూచించారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

**చిల్పూర్, మార్చి 28 ప్రభాతవార్త :**



మల్లన్నగండి రిజర్వాయర్‌లోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ వ్యక్తిని పోలీసులు కాపాడిన సంఘటన శనివారం నెలకొంది. సంఘటనకు సంబంధించి చిల్పూర్ ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి... శనివారం మధ్యాహ్నం ఫతేపూర్ గ్రామానికి చెందిన సిద్దుల



శ్రీనివాస్ (55) మనస్థాపంతో మల్లన్నగండి రిజర్వాయర్‌లోకి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కాగా, సంఘటనకు సంబంధించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా వెంటనేస్పందించిన ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని రిజర్వాయర్ గేట్ ఆపరేటర్ శ్రీను, ఈతగాడు సమీర్ సహకారంతో నీటిలో మునిగిపోతున్న వ్యక్తిని తెప్ప సహాయంతో సురక్షితంగా బయటకు తీశారు. అనంతరం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి శ్రీనివాస్‌కు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కాగా, ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని సమాయానికి రక్షించిన సందర్భంగా ఎస్ఐ నవీన్‌కుమార్, కానిస్టేబుల్ వీరన్న, రిజర్వాయర్ గేట్ ఆపరేటర్‌శ్రీను, మల్కాపురం గ్రామానికి చెందిన ఈతగాడు సమీర్‌ను ప్రజలు అభినందించారు.

# మహిళలకు అండగా ప్రజా ప్రభుత్వం : చైర్ పర్సన్ పెండెం

**నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త**

పట్టణంలోని 1వ వార్డు మాదన్నపేటలో మహిళలకు ఇందిరమ్మ చీరలను నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్ శనివారం వార్డు కౌన్సిలర్ కొత్తకొండ మేఘన శ్యామ్ రాజ్ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు సౌకర్యం, వడ్డీ



లేని రుణాలు వంటి పథకాలతో పాటు ఇంద్రమ్మ చీరల పంపిణీతో మహిళలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రెడ్డి సహకారంతో అవసరం ఉన్న చోట మహిళా సమాఖ్య భవనాలను నిర్మిస్తామన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరను పంపిణీ చేస్తామని తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్‌ని సన్మానించిన స్వయం సహాయక సంఘ సభ్యులకు 1వ వార్డు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ బాణాల ప్రసన్న శ్రీనివాస్, పొన్నాల మనీషా ప్రకాష్, వేల్పుల శ్రీలత, దితి దుడేల శ్రీను, బండి స్వరూప, అధ్యక్షురాలు అలం అరుణ, ములుగూరి మమతా, మున్సిపల్ అధికారులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, 1వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించండి

**నర్సంపేట, మార్చి 28, ప్రభాతవార్త**



ప్రజాస్వామ్య బద్దంగా తమ హక్కులను అడుగుతే మహిళాలు అని చూడకుండా అర్థరాత్రి అరెస్ట్ చేయడం ఎంతవరకు సరైందని బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటణ ద్వారా మాట్లాడుతూ ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గత 18 రోజుల నుండి సమ్మె చేస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపడానికి చలో హైదరాబాద్ వెళ్తుంటే మహిళలు అని చూడకుండా అర్థరాత్రిలు ఇండ్లలోకి వెళ్లి ఆశాలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న పారితోషకాలు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి ఆశాకు ఫిక్స్ డ్ గా 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బీఆర్‌టియు అండగా ఉంటుందన్నారు.

# రాజకీయ కక్షతోనే తనపై అక్రమ కేసు



**చెన్నారావుపేట, మార్చి 28, ప్రభాతవార్త**

అధికార పార్టీ నాయకులు తనపై కావాలనే రాజకీయ కక్షతోనే అక్రమ కేసులు పెట్టారని మండలంలోని జల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి బీఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ అన్నారు. ఇటీవల జరిగిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు గొడవ నేపథ్యంలో తాను ధర్నా వద్ద లేనప్పటికి పోలీసులు కేసు పెట్టడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొడవ వాస్థవ విషయాలు తెలుసుకోకుండానే పోలీసులు ఏకపక్షంగానే వ్యవహరించారన్నారు. అగ్రవర్ణ కులస్తుల స్వార్థ్య రాజకీయాలు మండలంలో ఎక్కువ రోజులు పనిచేయవన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే అనుచరులు, కాంట్రాక్టర్లు పన్నిన కుట్రలో భాగమే తన అరెస్టు అన్నారు. కనీసం పోలీసులను స్వతంత్ర్యంగా వ్యవహరించే పరిస్థితి లేదన్నారు. ప్రశాంతంగా ఉండే జల్లి గ్రామంలో ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడటం మంచిది కాదన్నారు గతంలో [illegible] తనపై ఎన్నో కేసులు వచ్చాయన్నారు. ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు ఎల్లప్పుడు తన వెంటనే ఉంటారన్నారు. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం వాస్తవ విషయాలు తెలుసుకొని ఘటన స్థలంలో లేకున్నా తనపై పెట్టిన కేసును తొలగించాలన్నారు.

# జంట గ్రామాలలో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయండి

**నల్లబెల్లి, మార్చి 28, ప్రభాతవార్త**

మా జంట గ్రామాలైన మేడపల్లి రాంపూర్ గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ సంబంధిత విద్యుత్ శాఖ ఏఈ మధుకర్‌కు సర్పంచులు అరెం సాంబయ్య, పురం భాస్కర్‌లు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండలంలోని మేడపల్లి రాంపూర్ జంట గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ గత సుమారు 40 50 సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో తరచూ విద్యుత్తు ఆటంకం



కలగడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించడంతోపాటు ఏళ్ల నాటి విద్యుత్ స్తంభాలను తొలగించి నాణ్యతతో కూడిన నూతన విద్యుత్ స్తంభాలను రెండు గ్రామాలలో ఏర్పాటుచేసి విద్యుత్ సమస్యను పరిష్కరించడం తోపాటు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులను వినతిపత్రం ద్వారా కోరినట్లు వారు తెలిపారు. దీనికి స్పందించిన విద్యుత్ అధికారులు త్వరలోనే ఈ సమస్యను పరిష్కరించి ఈ జంట గ్రామాలలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు సంబంధిత శాఖ ఏఈ బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు జంట గ్రామాల సర్పంచ్లు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**దుగ్గొండి, మార్చి 28, ప్రభాతవార్త**

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ములుక చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం మృతురాలి కుటుంబాన్ని కుమారుడు ములుక ఐలయ్య స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు పరామర్శించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతురాలి కుటుంబానికి రూ.ఐదు వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శలో గ్రామ పార్టీ అధ్యక్షుడు జంగ రంగారెడ్డి, ఉపసర్పంచ్ కట్టయ్య, సొసైటి మాజీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, నాయకులు రత్నాకర్‌రెడ్డి, బండారి రమేష్, మంద నర్సయ్య, ములుక ప్రశాంత్, మామిడాల వేణు, శ్యామ్‌సుందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, కన్నెబోయిన రాజన్న, రాజు, సతీష్, గోపాల్‌రెడ్డి, ములుక స్వామి, ములక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ముందడుగు వేస్తున్న మా గ్రామం

**నల్లబెల్లి, మార్చి 28, ప్రభాతవార్త**

అభివృద్ధిలో మా గ్రామం ముందడుగు వేస్తుందని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనలో పోటీ పడుతుందని మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామ సర్పంచ్ సపవట్ కవితా దేవు నాయక్ పేర్కొన్నారు. గ్రామంలో శనివారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసే విద్యుత్ స్తంభాల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండలంలోని మూడుచెక్కలపల్లి గ్రామాన్ని గ్రామస్తుల సహాయ సహకారాలతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ముందుకు



సాగుతున్నామని వారు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారుల సహాయ సహకారాలతో మా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకోవడంతో వాటిని తొలగించి వాటి స్థానంలో సంబంధిత శాఖ అధికారుల చొరవతో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పబ్బోదు నరసింహ చారి బొమ్మిడి వెంకన్న ఖమ్మంపాడు కరుణాకర్ రెడ్డి మదర్. విద్యుత్ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఐక్యతతో గ్రామాల అభివృద్ధి



**దుగ్గొండి, మార్చి 28, ప్రభాతవార్త**

ప్రజల ఐక్యతతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఎంపిడివో లెక్కల అరుందతి అన్నారు. మండల కేంద్రం రైతు వేదికలో శనివారం వార్డు సభ్యుల శిక్షణ ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల పనితీరు గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు నిధుల వినియోగం పారిశుద్ధ్యం, గ్రామాభివృద్ధి ప్రణాళికలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యులు మరింత సమర్ధవంతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, శిక్షకులు ఎం.నరేష్, రాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

**దుగ్గొండి, మార్చి 28, ప్రభాతవార్త**

మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డా.భరత్‌రెడ్డి 425 మంది విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. డా.దేవేందర్ సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈ వేసవి కాలంలో చాలా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఒదెల మల్లయ్య, డా.గుండ రవీందర్, ఏఎన్ఎం శారద, దివ్య,




ఫార్మసిస్టు అన్నపూర్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

**టీబీజికేఎస్, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో**

**మెడికల్ బోర్డు నిర్వహించాలి**



**భూపాలపల్లి రూరల్, మార్చి 28, ప్రభాతవార్త**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టిబిజికేఎస్, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి, టీబీజీకెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గార్లు మరియు టిబిజికెఎస్ భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్య , బిఆర్ఎస్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణిలో మెడికల్ బోర్డును పునరుద్ధరించి డిపెండెంట్ కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం బకాయి ఉన్న 50 వేల కోట్ల రూపాయలను చెల్లించాలని డిమాండ్ చేశారు. మారు పేర్లు మరియు విజిలెన్స్ అంశం పై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని, 2025 నుండి పెండింగ్లో ఉన్న డిపెండెంట్లకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ ప్రభుత్వం మెడలు వంచి కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా బిఆర్ఎస్, టీబీజికేఎస్ పనిచేస్తుంది అని, ఈ రోజు చేపట్టిన ఈ ధర్నా కార్యక్రమం హెచ్చరిక మాత్రమే, అని ఇలానే సింగరేణి కార్మికుల సమస్యలను గాలికొదిలేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలను ఉధృత్తం చేస్తామని హెచ్చరించారు. ఆనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు నల్లబెల్లి సదానందం, రత్నం అవినాష్, దేవరకొండ మధు, లక్షీ మ్రరాజం, అన్నాడి మల్లారెడ్డి, సురేష్, రమేష్, రాజేందర్, జరుపుల కిషన్, గొడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రాజమ్మ మృతి బాధాకరంసినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్

**టేకుమట్ల మార్చి 28 ప్రభాతవార్త:**



మిట్టపల్లి మిత్ర మండలి ముఖ్య సలహాదారుడు ఒళ్ళమళ్ళ నవీన్ నానమ్మ ఒళ్ళమళ్ళ రాజమ్మ(62) మృతి చెందడం బాధాకరం అని ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ సంతాపం వ్యక్తం చేశారు. శనివారం టేకుమట్ల మండలం లోని ఎంపేడు గ్రామం లో నవీన్ కుటుంబం ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి తెలిపారు. ఈ సందర్భంగా మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ. ఒళ్ళమళ్ళ రాజమ్మ(62) మృతి బాధాకరం అని ఎంతో మంది మా లాంటి కళాకారులకు చేసిన సేవలు మరువలేవని ఆయన గుర్తు చేశారు. రాజమ్మ ఆత్మ కి శాంతి చేకూరాలని. నవీన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో మిట్టపల్లి మిత్ర మండలి వ్యవస్థపాక అధ్యక్షులు పుల్ల సతీష్, ఉపాధ్యక్షులు ఆదర్ల మహేందర్, మిట్టపల్లి మిత్ర మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాటారం 1వ వార్డులో ముమ్మరంగా డ్రైనేజీ పనులు

**పరిశుభ్రతే ధ్యేయం**

**సర్పంచ్, ఉపసర్పంచ్ ఆదేశాలతో రంగంలోకి వార్డు సభ్యులు**

**మురుగు కాలువల పూడికతీత..**

**హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు**

**కాటారం, మార్చి 28, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని 1వ వార్డులో పారిశుధ్య పనులు శనివారం ముమ్మరంగా కొనసాగాయి. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్న లక్ష ్యంతో గ్రామ సర్పంచ్ పంతకాని సదువలి, ఉపసర్పంచ్ కొండగొర్ల బాణయ్య ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. వారి ఆదేశాల మేరకు 1వ వార్డు సభ్యురాలు కొండపర్తి జ్యోతిరవి పర్యవేక్షణలో వార్డులోని ప్రధాన మురుగు కాలువలను (డ్రైనేజీలను) శుభ్రం చేయించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికను, చెత్తాచెదారాన్ని తొలగించి నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ.. దోమల బెడద లేకుండా, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ౕనిస్తూ ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. డ్రైనేజీ క్లీనింగ్ పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం

## ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు బ్యాగ్ లు పంపిణీ

**మొగుళ్లపల్లి, మార్చి28 , ప్రభాత వార్త:**



మండలంలోని మొగుళ్లపల్లి ఉన్నత పాఠశాలలకు కోలిన్స్ ఏరోస్పేస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్బ్యాగ్లను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి పోలిలేని రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల చదువుకునే విద్యార్థుల సౌకర్యార్థం మా సంస్థ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇంకా ఏమైనా సదుపాయాలు కావాలంటే మాకు తెలియజేస్తే వెంటనే అందజేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు భాగ్యశ్రీ ఉపాధ్యాయులు వెంకన్న, కళ్యాణి, రాజయ్య, శ్రీకాళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సన్మానం

**మొగుళ్లపల్లి, మార్చి28 , ప్రభాత వార్త:**

మొగుళ్లపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనా నిమ్మల సారయ్యను శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు శాలువతో సన్మానించిరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో జర్నలిస్టుల పాత్ర కీలకమని వారు ఉన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేసి పరిష్కరించే దిశగా కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, మాజీ జడ్పీటిసి జోరుక సదయ్య, మాజీ చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ కోడారి రమేష్, ముడపు రవి, రమేష్, కుమార్ తదితరులు ఉన్నారు.



జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## వేసవిలో విద్యుత్ సరఫరాకు అనుగుణంగా పూర్తి సన్నద్ధం

**ఎస్ ఈ మల్చూర్ వెల్లడి**

**భూపాలపల్లి రూరల్, మార్చి 28, ప్రభాతవార్త**

వేసవి కాలంలో వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్తును అందించడంపై పూర్తిగా దృష్టి సారించినామని భూపాలపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి మల్చూరు తెలిపారు . వేసవిని దృష్టిలో ఉంచుకొని గతేడాది చివర నుంచే అప్రమత్తమైనామని , ఏ విపత్తు ఎదురైనా సరఫరాను నిరంతరాయంగా అందించడమే లక్ష ్యంగా పెట్టుకున్నామని , ఇప్పటి వరకు లోడ్ పెరిగే ప్రాంతాలలో అంచనా ,మేరకు వ్యాప్తంగా 38 నూతన నియంత్రికలను అందుబాటులోకి క్షేత్ర స్థాయిలో ఏర్పాటు చేశామని తెలిపారు . ఉపకేంద్రాల సామర్థ్యం పెంచేలా రెండు సబ్ స్టేషన్లు పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యం అందుబాటులోకి తెచ్చామని చెప్పారు . అంతరాయాల నివారణకు ప్రత్యేక వ్యవస్థ.. వినియోగదారులకు నిరంతర సరఫరా అందించాలనే ఉద్దేశంతో ఇంటర్‌లింకింగ్ వ్యవస్థను తీసుకొచ్చామని ఇప్పటివరకు మూడు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, అత్యవసర పరిస్థితులు ఎదురైనా, ఏదైనా ఉపకేంద్రంలో సమస్య తలెత్తినా ఆ పరిధిలో అంతరాయం ఏర్పడినా పరిష్కారమయ్యే వరకు మరో కేంద్రం నుంచి సరఫరాను పునరుద్ధరించేందుకు ఏర్పాట్లు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు . ఒకదానికి ఒకటి అనుసంధానం చేస్తు ప్రస్తుతం 20 కిలోమీటర్లకు పైగా పనులు పూర్తి చేశామని వెల్లడించారు . అందుబాటులోకి సరికొత్త విధానాలు: విద్యుత్తు సంస్థలో వినియోగదారుల సేవలకు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తు, ఏ అవసరమొచ్చినా కార్యాలయాల బాటపట్టకుండా వాట్స్ అప్ చాట్ బాట్ , విద్యుత్ ప్రజా వాణి , 1912 టోల్ ఫ్రీ నంబర్ , వినియోగదారుల ముందు ఉంచామని మెరుగైన సేవలందించడమే లక్ష ్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు .

## ఈవ్ టీజింగ్ అరికట్టేందుకు ఎస్సై అమూల్య ప్రత్యేక నిఘా

**టేకుమట్ల మార్చి 28 ప్రభాతవార్త:**

టేకుమట్ల మండలంలో బాలికలపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా టేకుమట్ల ఎస్సై అమూల్య సాధారణ మహిళ వేషధారణలో పదవ తరగతి పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులతో కలిసి ఉండి పరిస్థితులను నిక్షి తముగా పరిశీలించారు. శనివారం భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు టేకుమట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పదవ తరగతి పరీక్ష కేంద్రం వద్ద బాలికలపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా విద్యార్థి వేషధారణతో పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులతో కలిసిపోయి ఉండారు. పరీక్ష కేంద్ర పరిసరాలలో అల్లర్లు చేసే యువకులను, అనుమానంగా తిరిగే వ్యక్తులపై ప్రత్యేక నిగా ఉంచి బాలికలు నిర్భయంగా పరీక్షలు రాసేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇలాంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులను భద్రత పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యత అని, పరీక్ష కేంద్రాల వద్ద ఈవ్ టీజింగ్, వేధింపులు, అనుచిత ప్రవర్తనపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికలు ధైర్యంగా చదువుపై దృష్టి పెట్టి పరీక్షలు బాగా రాయాలని సూచించారు.



# బాలల సదనంలో సర్వైవర్ నెట్‌వర్కింగ్ సమావేశం

**మహబూబాబాద్ టౌన్, మార్చి28, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాలల సదనం వసతిగృహంలో శనివారం షేర్ ఎన్‌జీవో, జెఆర్‌సి సంస్థల ఆధ్వర్యంలో సర్వైవర్ నెట్‌వర్కింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా న్యాయసేవాధికార సంస్థ మీడియేటర్, సీనియర్ న్యాయవాది చెన్న మల్లారెడ్డి మాట్లాడుతూ వేదింపులు, కష్టాల నుండి బయటపడిన బాలికలు, మహిళలకు మానసిక ధైర్యాన్ని నింపడం, వారిని




సమాజంలో స్వశక్తితో ఎదిగేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. సమాజంలో వేదింపులకు గురైన వారు తమను తాము బాధితులుగా కాకుండా ఆ కష్టాలను జయించిన సర్వైవర్స్‌గా గుర్తించుకోవాలని పిలుపునిచ్చారు. సిడబ్ల్యుసి చైర్మన్ నాగవాణి మాట్లాడుతూ బాలికల రక్షణ, సంక్షేమం, పునరావసంపై చర్చించేందుకు సమావేశం నిర్వహించామన్నారు. బాధిత బాలికలకు సమగ్ర సహాయం అందించడానికి సంబందిత విభాగాల మధ్య సమన్వయం అవసరమని ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీవో నిర్వహకురాలు వసుందర, రాజ్యలక్ష్మి, జ్యోత్స్న, శ్రీలత, హిమబిందు, ఉమ, మహేశ్వరి, సరస్వతి, సరోజ, అరుణ తదితరులు పాల్గొన్నారు.




## సంతులాల్‌పోడ్ తండాలో పోలీసులపై దాడి..?

**బయ్యారం, మార్చి28, ప్రభాతవార్త:**

బయ్యారం మండలంలోని సంతులాల్‌పోడ్ తండాలో శనివారం ఓ వివాదం జరుగుతుందని స్థానిక పోలీసులకు సమాచారం అందడంతో హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోగా ముగ్గురు యువకులు పోలీస్ సిబ్బందిపై దాడి చేసినట్లు గ్రామస్థులు తెలిపారు.

దీనిపై ఎస్సై తిరుపతిని వివరణ కోరగా పోలీసులపై దాడి చేసిన యువకుల కోసం పోలీస్ బలగాలతో ముమ్మర గాలింపు చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామంలో ఎందుకు వివాదం జరిగిందో, పోలీసులపై దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**బయ్యారం, మార్చి28, ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీ పరిధిలోని స్థానిక వడ్డెర కాలనీలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో భాగంగా వడ్డెర కాలనీలో పొరిక బలరాంనాయక్ ఎంపి నిధుల నుండి రూ.5లక్షల వ్యయంతో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ శంకుస్థాపన చేశారు. కాలనీవాసులు రోడ్డు కోసం ముప్పై ఏళ్ల ఎదురుచూపులు నెరవేరడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు, వార్డు సభ్యులు బొమ్మకంటి రాంబాబు, భూక్య సాలుకు కిషన్, చల్లా సురేష్, పెనుగొండ పుల్లయనయ, వెంకయ్య, బాలరాజు, రాజు, వెంకటేశ్వర్లు, రవి, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

**గార్ల, మార్చి28, ప్రభాతవార్త:**



ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని హైద్రాబాద్‌లో ఆశ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఆందోళనకు వెళ్లకుండా ఆశా కార్యకర్తలను ప్రభుత్వం ముందస్తుగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని యూనియన్ మండల నాయకురాలు పందుల రమాదేవి అన్నారు. హైద్రాబాద్‌కు ఆందోళనకు బయలుదేరుతున్న మండల ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులను, ఆశా కార్యకర్తలను జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు ఎస్సై సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం ముందస్తూ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. ఆశా కార్యకర్తలకు ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తుంటే ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. అరెస్ట అయిన వారిలో నమ్మి, విజయలక్ష్మి, రేణుక, నీలమ్మ, సుజాత, పద్మ తదితరులు ఉన్నారు.

## కార్మికుల ధర్నాను విజయవంతం చేయాలి

**మహబూబాబాద్ టౌన్, మార్చి28.1**



ఆర్టిజన్ కార్మికులు, అన్మాండ్‌కార్మికులు, పీస్‌రేటన స్పాట్ బిల్లర్స్ కార్మికులు, స్వామ్ కార్మికులు, ఆర్టిజన్‌లుగా కాకుండా మిగిలిపోయిన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న మహబూబాబాద్‌లో తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని టివిఎఆ జెఏసి జిల్లా చైర్మన్ జిల్లాజి అశోక్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ మన హక్కుల సాధన కోసం, ఆర్టీజన్స్‌కి ఎపిఎస్‌ఈబి సర్వీస్ రూల్స్ కన్వర్షన్ వర్తింప చేయాలని, అన్మాన్లను ఆర్టిజన్‌లుగా గుర్తించాలని, స్పాట్ బిల్లర్లకి 30రోజుల పని వేతనాలు కల్పించాలని, మిగిలిపోయిన కార్మికులను ఆర్టిజన్‌లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మన ఐక్యతే మన బలమని, మన పోరాటమే భవిష్యత్ అని కార్మికులు భారీసంఖ్యలో ధర్నాకు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట పెద్ది భాస్కర్, డివిజన్ చైర్మన్ ఎం.డి మసూద్ పాషా, కన్వీనర్ నీరుడు వెంకటేశ్వర్లు ఉన్నారు.

## రాష్ట్ర మహాసభల గొడపత్రిక ఆవిష్కరణ

**మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి28, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడలో ఏప్రిల్ 3న జరుగనున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా 7వ మహాసభ, ఏప్రిల్ 10,11న హైద్రాబాద్‌లో జరిగే 7వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం జిల్లా ప్రధాన కార్యదర్శి చారి హరీష్ ఆధ్వర్యంలో సంబందిత గొడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు అరుణోదయ తన ఆటపాటలతో చేయూతను అందిస్తుందని, ప్రత్యేక తెలంగాణ పోరాటంలో అరుణోదయ పాట ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందని అన్నారు. ప్రజలను చైతన్యం చేయడానికి కృషిచేస్తున్న అరుణోదయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. నాగరాజు, అనిత, రంగమ్మ, సోనియా, మౌనిక, హైమ, సుజాత, పుష్ప, వెంకటమ్మ, ఎల్లమ్మ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## అలిగేరులో ప్రమాదవశాత్తు పడి గొర్ల కాపరి మృతి

**బయ్యారం, మార్చి28, ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలోని అలిగేటి వాగులో ప్రమాదవశాత్తు పడి గొర్ల కాపరి పొనక రాములు(55)మృత్యువాత పడినట్లు స్థానికులు తెలిపారు. స్థానిక తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం గొర్లు కాసేందుకు వెళ్లి గొర్లను అలిగేరు దాటించే క్రమంలో గొర్లతో పాటు ఈదుకుంటూ అవతలి ఒడ్డుకు వెళ్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు మృత్యువాత పడి ఉండవచ్చని తెలిపారు. మృతుడు మండలంలోని రామచంద్రపురం పంచాయతీకి చెందిన చింతోని గుంపు గ్రామ నివాసి. మృతునికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉంది. మృతుని బందువుల పిర్యాదు మేరకు స్థానిక ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవ పంచనామ నిమిత్తం మహబూబాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఘనంగా యూత్ పార్లమెంట్ నిర్వహణ

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 28 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గణిత విభాగంలో యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విభాగాధిపతి డాక్టర్ భారవి శర్మ ప్రారంభించగా, చాకలి ఐలమ్మ మహిళ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అజ్మీరా శంకర్ మరియు జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు పర్యవేక్షణలో మాక్ పార్లమెంటు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ సౌజన్య లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించగా, పి.మహేందర్ ఫైనాన్స్ మినిస్టర్‌గా, ఎల్.సాయికుమార్ ఎక్స్టర్నల్ అఫైర్స్ మినిస్టర్‌గా, ఎన్ సురేష్ డిఫెన్స్ మినిస్టర్ గా, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మంత్రిగా కే అంకితలు వ్యవహరించారు. 2025 26 బడ్జెట్లో విద్యకు కేటాయించిన బడ్జెట్, అమెరికా ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం భారతదేశ పై దాని ప్రభావం, యువతపై సామాజిక మాధ్యమాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రభావం ఎలా ఉంటుంది అనే అంశాల మీద చర్చలు వాదోపవాదాలు జరిగాయి. విద్యార్థులందరూ చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం అంతా చాలా ఉల్లాసభరితంగా ఆహ్లాదకరంగా జరిగింది. మాక్ పార్లమెంట్లో బి.కావ్య, కే. రజిత, జి.మమత, వీ.రోజా, కే.పావని ఉత్తమ ప్రదర్శన కనపర్చినందుకు వారికి అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మేరా యువ భారత్ డిపార్ట్మెంట్ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల స్టేట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా మాథెమాటిక్స్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ప్రొఫెసర్ ఎల్‌పి రాజ్ కుమార్, డా.తిరుమలదేవి, డా.కే.సోమయ్యా విద్యార్థులు పాల్గొన్నారు.



## బిఫార్మసి పుస్తకాల కొనుగోలుకు కోటేషన్ల ఆహ్వానం

**మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి28, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలో 2026–27విద్యా సంవత్సరానికి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా ఫార్మసీ కళాశాల కోసం బి.ఫార్మసీ పుస్తకాల కొనుగోలు కోసం కోటేషన్లను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల జిల్లా కోఆర్డినేటర్ జయ శ్రీ శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 29 నుండి ఏప్రిల్ 2వరకు జిల్లాకేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/ కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

## తెలంగాణ కార్మిక సమాఖ్య జిల్లా అధికార ప్రతినిధిగా శ్రీనివాస్ రెడ్డి

**బయ్యారం, మార్చి28, ప్రభాతవార్త:**



తెలంగాణ కార్మిక సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధిగా బయ్యారం మండలకేంద్రానికి చెందిన నాయిని శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. హైద్రాబాద్‌లో తెలంగాణ కార్మిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కలకోటి రాములు ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ కార్మిక సమాఖ్య మహబూబాబాద్ జిల్లా కమిటీని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. తెలంగాణ కార్మిక సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధిగా మండలానికి చెందిన నాయిని శ్రీనివాస్ రెడ్డిని నియమించినట్లు తెలిపారు.

# ఇనుగుర్తి గురుకుల పాఠశాలలో "అక్షర" నిరక్ష్యం

### గేటుపై దర్శనమిస్తున్న ఊరి పేరు స్పెల్లింగ్ తప్పు

### రోజూ చూస్తున్నా పట్టించుకోని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

**ఇనుగుర్తి, మార్చి 28, ప్రభాతవార్త:**

విద్యార్థులకు అక్షర జ్ఞానం ప్రసాదించి, వారిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థలోనే అక్షర దోషాలు దర్శనమిస్తున్నాయి. ఆ తప్పులను సరిదిద్దాల్సిన గురువులే తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల సిబ్బంది నిరక్ష్యాన్లికి ఈ ఘటనే నిలువెత్తు నిదర్శనం. వివరాల్లోకి వెళితే.. ఇనుగుర్తిలోని ఈ సాంఘిక సంక్షేమ గురుకులంలో 5వ తరగతి నుండి జూనియర్ కళాశాల స్థాయి వరకు విద్యార్థులకు పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలోనే విద్యాబోధన జరుగుతోంది. విద్యార్థినుల రక్షణ కోసం కొన్ని నెలల క్రితం పాఠశాలకు ప్రధాన ప్రవేశ ద్వారం (గేట్) ఏర్పాటు చేసి, దానికి రంగులు వేశారు. ఆ గేటుపై పాఠశాల పేరు, చిరునామా వివరాలను పెద్ద అక్షరాలతో రాయించారు. అయితే, ఇక్కడే ఓ పెద్ద తప్పు దొర్లింది. ఇనుగుర్తి పేరును ఇంగ్లీష్‌లో ఖివిగేబిగేళిగిబీక్తి అని రాయాల్సి ఉండగా, స్పెల్లింగ్ తప్పుగా 'ివిగేబిళిగిబీ్త్ర'అని రాయించారు. ఈ అక్షరాలు రాయించి నెలలు దాటుతున్నా ఆ తప్పును సరిదిద్దే వారే కరువయ్యారు. ప్రతిరోజూ అదే గేటు గుండా పాఠశాల ప్రిన్సిపాల్, ఇంగ్లీష్ మీడియంలో పాఠాలు చెప్పే టీచర్లు, లెక్చరర్లు వస్తూ వెళ్తుంటారు. అంత పెద్ద అక్షరాలతో కనిపిస్తున్న ఆ స్పెల్లింగ్ తప్పు వారి కంట పడకపోవడం విస్మయానికి గురిచేస్తోంది. ఒకవేళ చూసినా కూడా ఇది మన పనే కాదులే అన్నట్లుగా నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్నలు స్థానికుల నుండి వెల్లువెత్తుతున్నాయి. పాఠశాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే చదువుకున్న తల్లిదండ్రులు, స్థానికులు గేటుపై ఉన్న తప్పును గమనించి విస్తుపోతున్నారు. ఇంగ్లీష్ మీడియంలో బోధించే ఉపాధ్యాయులే తమ ఊరి పేరు స్పెల్లింగ్ తప్పుగా రాసి ఉంటే గుర్తించలేనంత నిరక్ష్యంగా ఉంటే, ఇక లోపల విద్యార్థులకు ఎలాంటి నాణ్యమైన విద్యను అందిస్తున్నారోనని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాల యాజమాన్యం స్పందించి గేటుపై ఉన్న అక్షర దోషాన్ని వెంటనే సరిదిద్దాలని డిమాండ్ చేస్తున్నారు.




## ప్రమాదాల నివారణలో కంటి చూపు కీలకం ఎస్ఐ మాలోత్ సురేష్

**నర్సింహులపేట, మార్చి 28 ప్రభాతవార్త**

వాహనాలు నడిపే డ్రైవర్లకు కంటి చూపు స్పష్టంగా ఉండటం అత్యంత కీలకమని, చిన్న నిరక్ష్యం కూడా పెద్ద రోడ్డు ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట ఎస్సై మాలోత్ సురేష్ అన్నారు. శనివారం డ్రైవర్లకు ఉచితంగా కంటి శిబిరం నిర్వహించి పరీక్షలు చేయించారు. డ్రైవర్లకు దుమ్ము, కాలుష్యం వల్ల వచ్చే కంటి సమస్యలపై డాక్టర్లు అవగాహన కల్పించారు. చూపు సమస్యలు ఉన్నవారికి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఎరైవ్‌ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా సాయి సిరి ఆప్టికల్స్, శరత్ మాక్స్ విజన్ ఐ కేర్ హనుమకొండ వారి సౌజన్యంతో ట్రాక్టర్, ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ప్రయాణికుల భద్రతను కూడా కాపాడవచ్చునని అన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే ఈ శిబిరం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎనగందుల సంతోష్, కాగు నవీన్, జీవన్, మహేందర్, రాజు డ్రైవర్లు, పోలీసులు తదితరులు ఉన్నారు.



## వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన

**నర్సింహులపేట, మార్చి 28 ప్రభాతవార్త:**

మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ పాత్ర, రైతులకు అందించే సేవలు, ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. వ్యవసాయం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక అని పంటల ఉత్పత్తి, పెంపు, నేల ఆరోగ్యం పరిరక్షణ, నీటి వినియోగంలో సమర్థత వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనాల వినియోగం, సరైన ఎరువుల ఉపయోగం, పురుగులు మరియు వ్యాధి నియంత్రణలో అనుసరించాల్సిన పద్ధతులను సమగ్రంగా వివరించారు. పంట బీమా, రైతు భరోసా, పిఎం కిసాన్ వంటి ప్రభుత్వ పథకాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. భవిష్యత్తులో యువత వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## పుట్టెడు దుఃఖంలో పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థి.

**నర్సింహులపేట మార్చి 28 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఓ విద్యార్థి పుట్టెడు దుఃఖంలో పదవ తరగతి పరీక్షకు హాజరైయ్యాడు. మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన నూకల శివకృష్ణ మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు. ఈ క్రమంలో శనివారం విద్యార్థి తండ్రి నూకల ఉప్పలయ్య కిడ్నీ సమస్యతో బాధపడుతూ మృతి చెందాడు. తండ్రి మరణానికి గుండెల్లో దాచుకొని గణితం పరీక్షకు హాజరయ్యాడు. పరీక్ష రాసిన అనంతరం గ్రామానికి చేరుకొని తండ్రికి తలకొరివి పెట్టాడు. తండ్రి చావుని దిగమింగుకుని మరి పరీక్ష రాసిన విద్యార్థిని చూసిన పలువురు కంటతడి పెట్టారు.



## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

**నర్సింహులపేట, మార్చి 28 ప్రభాతవార్త:**

పోయిన సెల్ ఫోన్ ను గంట లోనే వెతికి పట్టుకున్నారు నర్సింహులపేట పోలీసులు. కొమ్ములవంచ గ్రామానికి చెందిన బూరగుండ్ల విజయేందర్ శనివారం మండల కేంద్రంలో జరుగుతున్న సంతలో తన ఫోన్ ను పోగొట్టుకున్నాడు. స్థానిక పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేశాడు. వెంటనే పోలీసులు సీఈఐ ఆర్ ను ఉపయోగించి గంటలోనే వెతికి బాధితునికి అప్పగించాడు. దీంతో వెతికి పట్టుకున్న ఎస్ఐ సురేష్ ను, కీలకంగా వ్యవహరించిన బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ తిరుమలేశును అభినందించారు.




## ఏప్రిల్ 3న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా 7వ మహాసభను జయప్రదం చేయండి

**కొత్తగూడ మార్చి 28 ప్రభాతవార్త :**

ఏప్రిల్ 3న మండల కేంద్రంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా 7వ మహాసభను జయప్రదం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ శ్రీశేలం పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మహబూబాద్ జిల్లా 7వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరిం



చారు. ఈ సందర్భంగా ఈ శ్రీశైలం మాట్లాడుతూ సామ్రాజ్యవాద పాశ్చయిత విష సంస్కృతి ని వ్యతిరేకిస్తూ ప్రజా కలలు ప్రజా సాహిత్యం వర్ధిల్లాలని కోరుతూ వినూత్న విప్ల!!వకళారూపాలతో ప్రజలను చైతన్యం చేస్తూ మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నక్సల్బరీ!!వసంత మేఘ గర్జన వీర శ్రీకాకుళ విప్లవ పోరాటాలను గానం చేసిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగి!!నతెలంగాణ ఉద్యమ కాలంలో క్రియాశీలకంగా పాల్గొని రాష్ట్రం సిద్ధించే వరకు ఆటపాటలతో ప్రజల్ని ఆలరించి ఉద్యమాలు చేసిన అరుణోదయ సాంస్కృతి సమాఖ్య ఏప్రిల్ 3న కొత్తగూడ మండలంలోని స్థానిక సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కామ్రేడ్ కృష్ణ స్మారక భవనంలో మహబూబాబాద్ జిల్లా7వ మహాసభను నిర్వహించుకుంటుందని కావున కళాకారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో!!సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పార్టీ కొత్తగూడ మండల కార్యదర్శి బూర్కా బుచ్చి రాములు, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు తొలెం నిర్మల, రమ, లక్ష్మి, స్వప్న, రమ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కోసం ఎంపికలు

**కొత్తగూడ మర్చి 28 ప్రభాతవార్త :**

ఉమ్మడి వరంగల్ జిల్లా లో ఉన్నటువంటి ట్రైబల్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడలో ఉన్నటువంటి పాఠశాలలో ఐదవ తరగతి అడ్మిషన్ ప్రక్రియ కోసం మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడ నందు శనివారం బ్యాటరీ టెస్ట్ నిర్వహించుటకు ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు డి దేశి రామ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి బ్యాటరీ టెస్ట్ లను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా తరఫున 30 మంది విద్యార్థులు పాల్గొన్నారని అందులో 10 మంది ములుగు జిల్లా 5 వరంగల్ జిల్లా నుండి 15 మంది మహబూబాబాద్ జిల్లా నుండి ఈ పోటీలలో పాల్గొన్నారన్నారు. ఈ యొక్క బ్యాటరీ టెస్ట్ ప్రక్రియ ఈరోజు నుండి 30 వ తారీకు వరకు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కొత్తగూడ యందు నిర్వహించబడుచున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాములు జి సి డి ఓ మేడం విజయ, స్పోర్ట్స్ ఆఫీసర్ సిహెచ్ కొమ్మాలు, పాఠశాల హెచ్ఎం సారయ్య, ఎఫ్ఎసి సుబ్బా రావు, ఈసం స్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు కోచ్ లు పాల్గొన్నారు.





## గూడూరు నియోజకవర్గం చేయాలి

*గూడూరు, మార్చి 28, ప్రభాతవార్త*

అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ నేపథ్యంలో గూడూరును అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని నియోజకవర్గ సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం గూడూరులో జరిగిన సమావేశంలో సాధన సమితి ప్రతినిధులు మాట్లాడుతూఢిల్లీలో జరుగుతున్న ప్రస్తుత పాంర్లమెంటు సమావేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల డీ లిమిటేషన్ బిల్లును స్వాగతించారు. గూడూరు పాత సమితి, తాలూకా కేంద్రంగా కొనసాగి ప్రభుత్వ పరిపాలన అందించిన టువంటి పేరు పొందిన ప్రాంతంగా అన్ని అవకాశాలు ఉన్నాయని, అన్ని రకాల అర్హతలు ఉన్నయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గూడూరును ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం రానున్న రోజుల్లో గల్లీ నుండి ఢిల్లీ వరకు అన్నీ రాజకీయ పార్టీలునాయకులు, మాజీ, ప్రస్తుత ప్రజాప్రతినిధులు, కుల సంఘా లు, అన్నీ వర్గాల ప్రజలను కలుపుకొని నియోజకవర్గ సాధన దిశగా కార్యా చరణ రూపొందించుకునేందుకు ఏప్రిల్ 1న గూడూరు లో సమావేశం ఏర్పా టు చేయనున్నట్లు తెలిపారు. దీనికి అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి ప్రతినిధులు మెరెడ్డి సురేందర్, కత్తి స్వామి, నూకల సురేందర్, జలగం సంపత్ రావు, నూకల ఉపేందర్, సర్పంచ్ గుండెల వీరన్న పాల్గొన్నారు.



## నాట్లు ముందు రైతు బంధు ఏసింది బి ఆర్ ఎస్ పార్టీ : పెద్ది

*కొత్తగూడ మార్చి 28 ప్రభాతవార్త :*

రైతు నాట్లు వేసి ముందే రైతు బంధు వేసిన పార్టీ బీ ఆర్ ఎస్ ఎన్నికల ముద్దు రైతు బంధు వేసింది కాంగ్రెస్ పార్టీ అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో జిల్లా నాయకుడు ఈసం సమ్మయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై, ముఖ్యంగా రైతు సంక్షేమం మరియు బడ్జెట్ కేటాయింపులపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాకముందు మేనిఫెస్టోలో, పోస్టర్లలో ఏవైతే హామీలు ఇచ్చారో, వాటిని ఇప్పుడు చట్టబద్ధంగా అమలు చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నది నిరంతరం బి.ఆర్.ఎస్ పార్టీని విమర్శించడం కోసం కాదు, మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం అని గుర్తుంచుకోవాలి. కేసీఆర్ నాయకత్వంలో గిరిజనులకు, బలహీన వర్గాల రైతులకు అధికారికంగా సర్వే చేసి, లాంగిట్యూడ్, లాటిట్యూడ్ పద్ధతిలో పట్టాలు ఇచ్చాం. కొత్తగూడ. గంగారం మండలంలో గిరిజన రైతులకు పట్టాలిచ్చాం. ఖజానాలో ఎస్టీ , ఎస్‌డిఎఫ్ నిధులు మూలుగుతున్నా మంత్రి సీతక్క ఇప్పటివరకు ఎందుకు సమీక్ష నిర్వహించలేదు అని అన్నారు. రైతులతో కరెంటు డీడీలు కట్టించుకోకుండా, వెంటనే ఉచితంగా కరెంటు లైన్లు మంజూరు చేయాలని, బడ్జెట్‌లో దీనికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన హెచ్చరించారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో గిరిజన రైతుల సమస్యలపై స్పష్టమైన ప్రతిపాదనలు చేయాలి. ఇప్పుడు జరగబోయే ఈ బడ్జెట్ సమావేశాల్లో గిరిజన రైతులకు ఉచిత విద్యుత్. సాగు నీటి నిధులపై నిర్ణయం తీసుకోకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏమీ చేయలేదని స్పష్టమవుతుందన్నారు. ఈ సమావేశాల్లోనే సాగు భూములకు నిధులు కేటాయించి అమలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాంమని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని పునర్విభజన జరిగిందని, వారి స్వార్థ ప్రయోజనాల కోసమే ఉమ్మడి కొత్తగూడ మండలాలను వారి నియోజకవర్గంలో కలుపుకున్నారని, ప్రజలు అసంపూర్తిగా ఉన్నారని, ప్రజల ఇష్టానుసారం ప్రకారమే నియోజకవర్గంలో కలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మాజీ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, అధికార ప్రతినిధి నెహ్రూ, గజ్జి కొమురెల్లి. రమేష్ నాయక్, కిషన్ నాయక్, కాసర్ల సాంబయ్య, దూదిమెట్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## మెగా హెల్త్ క్యాంపులో మానవత్వం చాటిన స్టాఫ్ నర్స్ ప్రీతి

*కొత్తగూడ మార్చి 28 ప్రభాత వార్త :*

అమ్మలా ఓదార్చిన స్టాఫ్ నర్స్ ప్రీతి..ప్రజాపాలన కార్యక్రమంలో హృదయాన్ని కదిలించిన ఘటన స్టాఫ్ నర్స్ ప్రీతి సేవకు సర్పంచ్ భాగ్యమ్మ ప్రశంసలుప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ ఘనంగా సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులో సేవాభావానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన సంఘటన అందరినీ కదిలించింది. మండలంలోని హనుమాన్ తండకు చెందిన నూనవత్ అర్చన అనే గర్భిణి తన చిన్నారి బాబుతో కలిసి ఆరోగ్య పరీక్షల కోసం శిబిరానికి హాజరైంది. ఆమెతో సహాయం చేసేందుకు ఎవరూ లేకపోవడంతో పరీక్షల సమయంలో చిన్నారి బాబు ఏడుస్తూ ఇబ్బందిపడ్డాడు. ఈ



సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్స్ ప్రీతి హృదయానికి హత్తుకునేలా స్పందించింది. బిడ్డను తన ఒడిలోకి తీసుకుని, తల్లి ప్రేమతో లాలిస్తూ ఓదార్చింది. అర్చన పరీక్షలు పూర్తయ్యే వరకు బిడ్డను చూసుకుంటూ మానవత్వాన్ని చాటింది. ఈ ఘటనను గమనించిన సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ మాట్లాడుతూ ప్రజాపాలన అంటే ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారికి అండగా నిలబడటం. స్టాఫ్ నర్స్ ప్రీతి చూపిన సేవాభావం నిజంగా ప్రశంసనీయం. విధి కంటే మానవత్వాన్ని ముందుకు పెట్టి చేసిన ఈ సేవ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలి అంటూ ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు, రోగులు కూడా స్టాఫ్ నర్స్ ప్రీతిని ప్రశంసలతో ముంచెత్తారు.

## కేసముద్రంలో 2 కిలోల గంజాయి పట్టుకున్న పోలీసులు.....

### నలుగురు నిందితులకు రిమాండు...

*కేసముద్రం మార్చి 28 ప్రభాతవార్త....*

కేసముద్రం పోలీసులను అభినందించిన ఎస్పీ, డీఎస్పీ. కేసముద్రంలో గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను శనివారం కేసముద్రం పోలీసులు అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు. కేసముద్రం సిఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం ముత్యాలమ్మ గూడెంకు చెందిన ఎస్కే రఫీ(21), జుజ్జూరు రఘు(21), జమాండ్లపల్లికి చెందిన సముద్రాల శ్రీనాథ్(20), బెస్తవాడకు చెందిన పిట్టల సాయికుమార్(21) అను నలుగురు వ్యక్తులు శనివారం ఉదయం కేసముద్రం బైపాస్ వద్ద గంజాయి తరలిస్తుండగా పట్టుకోని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నలుగురు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి గత కొన్ని నెలలుగా ఒరిస్సా నుండి గంజాయి తీసుకోని వచ్చి చిన్న చిన్న పాకెట్స్ లో ప్యాక్ చేసి కేసముద్రం, మహబూబాబాద్ మున్సిపాలిటీ చుట్టుప్రక్కల గల యువతకు అమ్మి వారిని గంజాయికి బానిసలను చేసి డబ్బులు సంపాదిస్తున్నారు. వీరిపై గత నెల రోజులుగా నిఘా ఉంచి పక్కా సమాచారంతో శనివారం అదుపులోకి తీసుకోని వారి నుండి ఒక లక్ష రూపాయల విలువైన 2 కేజీల గంజాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి జైలుకు పంపించి వారి నుండి మహబూబాబాద్ జిల్లాకు సంబందించిన గంజాయి త్రాగే వారి వివరాలు సేకరించామని తెలిపారు. ఎస్పీ ఉతర్వుల మేరకు త్వరలోనే వారిని పట్టుకొని రీహ్యాబిటేషన్ సెంటర్ కు పంపించి వారిని గంజాయి మానిపించడం జరుగుతుందని సిఐ తెలిపారు. గంజాయి తరలిస్తున్న నిందితులను పట్టుకున్న కేసముద్రం సిఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి కిరణ్, పోలీస్ సిబ్బందిని మహబూబాబాద్ ఎస్పీ డా.పి.శబరీష్ ఐపిఎస్, డీఎస్పీ తిరుపతి రావులు అభినందించారు.







## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

*గంగారం మర్చి 28,ప్రభాతవార్త*



మండలం లోని ఫోనుగొండ్ల గ్రామానికి చెందిన పెనుక నాగమ్మ కు మంజూరైనా, సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం చెక్కును శనివారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అద్వర్యం లో పంపిణి చేసారు మంత్రి సీతక్క చోరువతో నాగమ్మ కు సిఎంఆర్ఎఫ్ నుండి 24000లు మంజూరు అయ్యాయి అని తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి సువర్ణపాక సరోజన జగ్గారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుక పురుషోత్తం, మాజీ సర్పంచ్ చేరుకుల సారలక్షి ృ కాంతారావు తదితరులు పాల్గొన్నారు

## అగ్నికి హావుతైన 9 ఎకరాల పామాయిల్ తోట

*కొత్తగూడ మార్చి 28 ప్రభాత వార్త :*



చేతికి అవచ్చిన తొమ్మిది ఎకరాల పామాయిల్ తోట అగ్నికి హావుతైపోయిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. రైతు భూపతి తిరుపతి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఎంపీడీఓ కార్యాలయం మరియు రైతు వేదికకు అతి సమీపంలో ఉన్న పామాయిల్ తోటలో అగ్నిప్రమాదం సంభవించడంతో పామాయిల్ తోటలో ప్రమాదవశాత్తు ఎరుగడి పడటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. తోటలో మంటలు ఎగిసిపడటంతో చెట్లతో పాటు, లక్షల రూపాయల విలువ చేసే డ్రిప్ పైపులు, వ్యవసాయానికి వాడే 100 పైపులు పూర్తిగా కాలిపోవడంతో సుమారు 11 లక్షలు నష్టం జరిగిందని కన్నీరు పెట్టుకున్నాడు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేశాడు.

## కార్యకర్తలకు భరోసా గా పెద్ది సుదర్శన్ రెడ్డి

*కొత్తగూడ మార్చి 28 ప్రభాతవార్త :*

మండలం లో విస్తృత పర్యటన చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మండలం పొగుళ్లపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్మనబోయిన మల్లయ్య జీవిత సహచరి లక్షి ృ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి పరామర్శించి ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఓటాయి గ్రామానికి చెందిన స్వేరో చింత సదానందం తల్లి చనిపోవడం తో వారి కుటుంబానికి పరామర్శించారు. మండల కేంద్రం లోని గాంధీనగర్ లోని దారం సమ్మయ్య కుమారుడు అఖిల్ మృతి చెందడం తో వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కొత్తగూడ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు యాదవ్, గంగారం మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, జిల్లా నాయకులు ఈసం సమ్మయ్య, పిఏసిఎస్ మాజీ చైర్మన్ దేశిడి శ్రీనివాసరెడ్డి, అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్, కాసర్ల సాంబయ్య, అజ్మీర రమేష్ నాయక్, జి కే యాదవ్, బానోత్ కిషన్, అజ్మీర రవి, గూడూరు రామచందర్, గజ్జి రామన్న, జిమ్మిడి శ్రీను, కాడబోయిన యాకన్న, గాదరి రాంబాబు, తదితరులు పాలుగోన్నారు.



# విద్యార్థులు ఎలాంటి అస్వస్థకు గురి కాకుండా చూసుకోవాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**పది పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా కేంద్రంలోని జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మి ‌ ప్రసన్నను పరీక్షలకు హాజరైన విద్యార్థుల సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షాకేంద్రంలో మొత్తం 200 మంది రెగ్యులర్ విద్యార్థులు, 3 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని, శనివారం నిర్వహించిన గణితం పరీక్షకు మొత్తం 203 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. అలాగే, పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిభిరాన్ని పరిశీలించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న మందులు, చికిత్సలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అస్వస్థత కలిగితే వెంటనే వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అత్యవసర మందులతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగరాజు, డిపార్ట్మెంటల్ అధికారి లక్ష్మి ‌ తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్లతరబడి పెండింగ్‌లో ఉన్న కేసులకు లోక్‌అదాలత్ ద్వారా పరిష్కారం

**-జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫి**




మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

కోర్టుల చుట్టూ తిరుగకుండా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సివిల్ కేసులు, రాజీపడదగ్గ క్రిమినల్ కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన పరిష్కరించుకొవచ్చని జిల్లా కోర్టు జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫి తెలిపారు. శనివారం జిల్లా కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ షాలిని షాకెల్లి అధ్యక్షతన జరిగిన లోక్ అదాలత్‌లో జడ్జి పాల్గొని మాట్లాడుతూ క్రిందిస్థాయి కోర్టుల సంఖ్య పెరుగుతున్నా పెండింగ్ కేసుల సంఖ్య తగ్గకపోగా రోజురోజుకు పెరుగుతున్నాయని, మనిషిలో పెరుగుతున్న స్వార్థం, ఆవేదన దీనికి ప్రధాన కారణం అన్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కక్షిదారులు ప్రత్యమ్నాయ పరిష్కార వేధిక అయిన లోక్ అదాలత్, మీడియేషన్ సేవలను వినియోగించుకోవాలన్నారు. సీనియర్ సివిల్ జడ్జి షాలిని షాకెల్లి మాట్లాడుతూ లోక్ అదాలత్ విజయవంతానికి, కక్షిదారులకు సత్వర న్యాయం అందించడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సహకరించాలన్నారు. కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లో తొర్రూరు పరిధిలో 338, మహబూబాబాద్ పరిధిలో 2540కేసులు పరిష్కారం కాగా సివిల్ కేసులు 15, రోడ్డు ప్రమాద నష్టపరిహార కేసులు 13 గాను 38,00,0000, సైబర్ క్రైమ్ 22 కేసులకు గాను 4,92,057/- నష్టపరిహారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, డిఎస్పీ తిరుపతిరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్‌చందర్, ప్రభుత్వ న్యాయవాది నగేష్ కుమార్, పిపి వెంకటయ్య, పోలీస్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తికి నిలువుటద్దం

**జాతీయ హాకీ క్రీడాకారుడు మన నాయకుడు కె.ఆర్ నాగరాజు**





వర్థన్నపేట ప్రభాతవార్త

రాజకీయ క్షేత్రంలో ప్రజా సమస్యలపై గళమెత్తే నాయకుల్లో ఒకరు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. అయితే ఆయన కేవలం రాజకీయ నాయకుడనే కాదు, అంతకు మించి ఒక గొప్ప క్రీడాకారుడనే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించడం ఇప్పుడు రాజకీయ, క్రీడా వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. నేషనల్స్ ప్లేయర్ టు ఎమ్మెల్యే ఒక స్ఫూర్తిదాయక ప్రయాణం హైదరాబాద్‌లో ప్రజాప్రతినిధుల కోసం నిర్వహించిన క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కేఆర్ నాగరాజు జాతీయ స్థాయి హాకీ క్రీడాకారుడని కొనియాడారు. యువతకు సందేశంఉన్నత స్థానాల్లో ఉన్న వారు క్రీడా నేపథ్యం కలిగి ఉండటం వల్ల, నేటి తరం యువతకు క్రీడల పట్ల సానుకూల దృక్ప థం ఏర్పడుతుంది.

**క్రీడలకు చేయూత ప్రభుత్వం లక్ష్యం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారులను గుర్తించి, వారికి సరైన వేదిక కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. కేవలం పోటీలు నిర్వహించడమే కాకుండా, క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి వసతులు, శిక్షణ అందించడం. సాధారణంగా రాజకీయాలు అంటే విమర్శలు, ప్రతివిమర్శలతో కూడుకున్నవి. కానీ ఒక క్రీడాకారుడు రాజకీయాల్లోకి వచ్చినప్పుడు, గెలుపోటములను సమానంగా స్వీకరించే స్పోర్ట్స్ మాన్ స్పిరిట్ వారిలో కనిపిస్తుందని కేఆర్ నాగరాజు గతంలో పోలీస్ ఆఫీసర్‌గా, ఇప్పుడు ఎమ్మెల్యేగా రాణిస్తుండటం వెనుక ఆయనలోని క్రీడాకారుడే కీలక పాత్ర పోషించారని చెప్పవచ్చు. ఎమ్మెల్యే నాగరాజు వంటి క్రీడా నేపథ్యం ఉన్న వారు ప్రజాప్రతినిధులుగా ఉండటం వల్ల, క్షేత్రస్థాయిలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం అయ్యే అవకాశం ఉందని కొనియాడారు. క్రీడలు మనిషికి కేవలం ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, క్రమశిక్షణను కూడా నేర్పిస్తాయని. ఎమ్మెల్యే నాగరాజు జాతీయ స్థాయిలో హాకీ ఆడటం మనందరికీ గర్వకారణమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

# పదొవ తరగతి పరీక్ష కేంద్రం తనిఖీ

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**



చిన్నగూడూరు,మార్చి28,ప్రభాతవార్త:

చిన్నగూడూరు మండలకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదొవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పరీక్ష సరళి, సౌకర్యాలను విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ వారికి అర్థమయ్యే రీతిలో విద్యను అందించాలని సూచించారు. బాలింతలకు, గర్భిణీలకు, చిన్నపిల్లలకు, బలవర్ధకమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. అంగన్వాడి టీచర్లు, పిల్లల హాజరు శాతం పూర్తిస్థాయిలో ఉండాలన్నారు. కలెక్టర్ వెంట తహశీల్దారు సంపత్‌కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో రజిని, ఎస్సై ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల కార్యక్రమం ముగింపు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 28 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల 5ఇయర్ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్) జాతీయ సేవాపథకం వాలంటీర్‌లు విశ్వవిద్యాలయం కాంపస్ లో, గుండ్ల సింగారం గ్రామంలో, పలివేల్పుల గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు, అందులో భాగంగా విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణ పరిసరాలలో క్లీన్ అండ్ గ్రీన్ చేపెట్టారు. ఏడురోజుల క్యాంపు శనివారంతో ముగింపు అయినట్టు జాతీయ సేవాపథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ వెల్లడించారు. రసాయన శాస్త్ర విభాగంలో 5ఇయర్ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీలో జాతీయ సేవాపథకం వాలంటీర్ లు వివిధ సామాజిక అంశాలతో తయారు చేసిన పోస్టర్‌లను ఆవిష్కరించారు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.మమత వారిని అభినందించారు.

**-వ్యాయామ కళాశాల క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ముగింపు..:**

వ్యాయమ కలశాల జాతీయ సేవాపథకం వాలంటీర్‌ల వారంరోజుల శిక్షణశిబిరం ముగింపు 6వ రోజుకు చేరుకున్న వ్యాయమ కళాశాల జాతీయ సేవాపథకం వాలంటీర్ లు గత6రోజూలుగా శ్రమదాన శిబిరం నడుపుతున్నారని ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కుమార్ తెలిపారు.

**- ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం..:**

కే.యూ. ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ఎన్ఎస్సెస్ వాలంటీర్లు గుండ్లసింగారం గ్రామంలో నిర్వహించిన "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పరిసరాలను శుభ్రపరిచారు. చెత్త, వ్యర్థాలను తొలగిస్తూ గ్రామంలో పరిశుభ్రతను నెలకొల్పడంతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నారాయణ ఇతర ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మహేందర్, డాక్టర్ రాధిక, డా.ఆసిం ఇక్బాల్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫ్.ఎన్. రమణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నెతాజీ, ఎన్ఎస్సెస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎం.సౌజన్య, డా. డి.శైలజ హాజరై వాలంటీర్ల సేవాభావాన్ని ప్రశంసించారు.

# ఆశా వర్కర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**సీఐటీయూ డిమాండ్**

**చలో హైదరాబాద్ కు వెళ్తుండగా ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టు**

**పోలీసుల చర్యపై ఆగ్రహం**



కాటారం/మహదేవపూర్, మార్చి 28, ప్రభాతవార్త

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర రాజధానిలో నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న ఆశా వర్కర్లను కాటారం, మహదేవపూర్ పోలీసులు ముందస్తుగా వేర్వేరుగా అరెస్టు చేశారు. ఈ చర్యను సీఐటీయూ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల ఇన్చార్జి కుమ్మరి రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ. 18,000 ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయిస్తూ తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్‌సీడీసీ (ఎల్సీడీసీ ) సర్వేలు చేయించుకుంటున్న ప్రభుత్వం, గతంలో చేసిన సర్వేలకు సంబంధించిన నిధులను ఇప్పటి వరకు విడుదల చేయలేదని తెలిపారు. అలాగే లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీలకు సంబంధించిన పాత, కొత్త బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు నెలకు రూ. 18,000 గౌరవ వేతనం ఖరారు చేయాలని,పెండింగ్‌లో ఉన్న రెండు నెలల పారితోషికాలను వెంటనే విడుదల చేయాలని,లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీల బకాయిలను ఇప్పించాలని,టీబీ కేసులు నయమైన వారికి రావాల్సిన ప్రోత్సాహకాలను అందించాలన్నారు.ఏఎన్ సీ , పీఎన్ సీ స్పూటం సేకరణలో టార్గెట్లు పెట్టడం మానుకోవాలన్నారు.తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరెస్టు అయిన వారిలో కాటారం, మహాదేవపూర్ ఆశా వర్కర్లు రాజేశ్వరి,పద్మ,లత, శైలజ, రుద్ర శైలజ తదితరులు ఉన్నారు.

## వాహనం ఢీకొని గుర్తు తెలియని వృద్ధురాలి మృతి

**మార్చి28(ప్రభాతవార్త)కాజిపేట్**

మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న టేకులగూడెం గ్రామం లోని నేషనల్ హైవే ఓ.ఆర్.ఆర్ మీద 26/03/2026 రాత్రి సుమారు 7 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియనీ వృద్ధురాలు మృతిచెందినది. మడికొండ, ఇన్స్పెక్టర్, పుల్యాల. కిషన్ ఆధ్వర్యంలో ఎస్సై, పెగడ. రాజ్ కుమార్ కథనం ప్రకారం మృతురాలు వయసు సుమారు 60 65 సంవత్సరాల వయస్సు కల్గి భిక్ష ఎత్తుకునేలా ఉందని మానసిక స్థితి కూడా సరిగ్గా లేనట్టుగా ఉందని తెలిపారు. ఆక్సిడెంట్ జరిగిన వెంటనే స్థానికులు ఆమెను 108 నందు ఎం.జీ.ఎం వరంగల్ ఆసుపత్రికి తరలించారు. ఆమె అక్కడే చికిత్స పొందుతూ చనిపోయిందని డాక్టర్స్ తెలిపారు. వృద్ధురాలు నైటీ ధరించినది. మృతురాలి మరణం పట్ల మడికొండ, ఇన్స్పెక్టర్, పుల్యాల. కిషన్ ఆధ్వర్యంలో ఎస్సై, పెగడ. రాజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా ఆమెను గుర్తు పట్టిన ఆమెకు సంబందించిన వివరాలు తెలిస్తే 8712685009 కు గాని 8712685248 నెంబర్ కు కానీ8712685123 కి గాని తెలుపగలరు

## రాములోరికి పట్టాభిషేకం

**మార్చి28(ప్రభాతవార్త)**



కాజిపేట్ మండల్కాజీపేట విష్ణుపురి సపరివారసమేత స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో త్రయాన్నిక దీక్షతో నిర్వహించినటువంటి సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవాలయంలో రాములోరికి ఘనంగా పట్టాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పరిపాలన నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ, ఆధ్వర్యంలో అర్చకులు, మనోజ్ త్రిపాఠి, ఆనంద్ కుమార్, త్రిపాఠి హరికృష్ణ, స్వామి రోహిత్, ఉపాధ్యాయ శివం దువ్వేది భక్తుల కోలాహలం మధ్య కార్యకర్తల సందడిలో ఘనంగా, నిర్వహించడం ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సునంద భాగ్యలక్ష్మి ౖ సుజాత అరుణ శ్రీ సిరిపురం వెంకటయ్య తుమ్మ శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది అనంతరం భక్తులందరికీ అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ అన్నపూర్ణ భవన్లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి నర్సంపేట, జగిత్యా

## ఎమ్మెల్యే.కె.ఆర్ నాగరాజు ని అభినందించిన సీఎం.రేవంత్ రెడ్డి

**మార్చి28(ప్రభాతవార్త)కాజిపేట్**

మండల్వర్ధన్నపేట, ఎమ్మెల్యే, కేఆర్. నాగరాజు, నేషనల్స్ లో హాకీ ఆడారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం. మాట్లాడుతూ, క్రీడల పట్ల గొప్ప స్ఫూర్తి కలిగిన వ్యక్తి నేషనల్స్ లో హాకీ ఆడిన ఎమ్మెల్యే, నాగరాజు అని అన్నారు. క్రీడా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ, అలవరుచుకోవాలని, ప్రజాప్రతినిధులు కూడా క్రీడల్లో పాల్గొని ఆదర్శంగా నిలవాలని సూచించారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అలాగే, గ్రామీణ స్థాయి నుండిప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన వసతులు, శిక్షణ అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా చర్యలుతీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు

## పజ్జూరి నారాయణ మృతి పార్టీకి తీరని లోటు

**మోతె, మార్చి 28 ప్రభాతవార్త.**

.మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు పజ్జూరి నారాయణ మృతి పార్టీకి తీరని లోటని కోదాడ మాజీ శాసనసభ్యుడు బొల్లం మల్లయ్య అన్నారు. శనివారం నారాయణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు సతీష్, దేవుల, మాజీ సర్పంచులు మూడ్ కృష్ణ నాయక్, బాబు నాయక్, గంగులు, గాంధీ, వెంకన్న, మండవ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత భగవద్గీత హనుమాన్ చాలీసా పంపిణీ

**మార్చి 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీ వరంగల్ ఆధ్వర్యంలో హన్మకొండ భద్రకాళి బండ్ సమీపంలోని గాయత్రి దేవి ఆలయంలో సుమారు 500 మందికి ఉచితంగా భగవద్గీత, మరియు హనుమాన్ చాలీసా పంచడం జరిగింది. జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు డా. గోళ్ళ రాజేంద్రప్రసాద్ మరియు జిల్లా నాయకులు పి ఓ సి సభ్యులు గడ్డం రాకేష్, జనసైనికుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డా. గోళ్ళ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భగవద్గీత మానవాళికి దిక్సూచి లాంటిది. భగవద్గీత బోధనలు నేటి ప్రపంచానికి అత్యంత అవసరం ఇది కేవలం ఒక మత గ్రంథం కాదు, ఇది మానవ జీవితాన్ని సరైన దిశలో నడిపించే ఒక దివ్య మార్గదర్శిని, నేటి తరానికి భగవద్గీత విశిష్టత తెలుపవలసిన అవసరం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. చిన్ననాటి నుంచే భగవద్గీత పటించడం అలవాటు చేస్తే దేశం సస్యశ్యామలంగా ఉంటుందని. ఎటువంటి నేరాలుఘోరాలు జరగవని తెలిపారు. ౧ వచ్చి ప్రతి గుడిలో ప్రతి వీధిలో ఉచితంగా భగవద్గీత పంపిణీ చేయబోతున్నట్లు తెలియజేశారు. సనాతన ధర్మం పరిరక్షణ మనందరి బాధ్యత అని గుర్తు



చేశారు. జిల్లా నాయకులు పి ఓ సి సభ్యులు గడ్డం రాకేష్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో భగవద్గీత ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఇది అంచెలంచెలుగా ప్రతి దేవాలయం వద్ద పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నాం. ప్రపంచ ప్రముఖులందరూ భగవద్గీత యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తున్నప్పుడు, హిందువులందరు చదవాలని, ముఖ్యంగా చిన్నపిల్లలందరికీ భగవద్గీత చదవడం అలవాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రమేష్, సురావ్, వంశీ, దయాకర్, గుండా సంతోష్ హరిధర్, మాలతి, నాగరాజు, పూర్ణ, రేవంత్, శివ, సిద్దు తదితరులు పాల్గొన్నారు

## గ్యాస్ బుకింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**భీమదేవరపల్లి :మార్చి 28(ప్రభాత వార్త)**



గ్యాస్ బుకింగ్ మోసాల పట్ల వినియోగదారుల అప్రమత్తంగా ఉండాలని ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్యాస్ బుకింగ్ పేరిట సైబర్ నేరాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, ఓటిపి, పిన్, ఇతర బ్యాంకు వివారాలను ఎవరికి షేర్ చేయవద్దని, కేవైసీ కోసం వచ్చే ఫోన్ కాల్స్ లో వివరాలను చెప్పకూడదని, ఏపీకే, తెలియని లింకులను ఓపెన్ చేయకూడదని, లింకుల ద్వారా నగదు ట్రాన్స్ఫర్ చేయకూడదని తెలిపారు. కేవలం అధికారిక యాప్ లు, అధికారిక వెబ్సైట్లో ద్వారా మాత్రమే గ్యాస్ బుక్ చేసుకోవాలని సూచించారు.. ఏదైనా తెలియని స్కాంకు గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1967 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు

## తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు

**ధర్మసాగర్ మార్చి 28( ప్రభాతవార్త):**



గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్నట్టు ముప్పారం సర్పంచ్ గుంటిపల్లి రేణుక స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న చేతిపంపులను తక్షణమే మరమత్తులు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. శనివారం గ్రామపంచాయతీ పాలకమండలి సమావేశం సర్పంచ్ రేణుక అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిలో భాగంగా పంచాయతీ పాలకవర్గం పలు కీలక తీర్మానాలు చేసి ఆమోదించింది. గ్రామంలో గ్రామ పంచాయతీ పక్షాన ఒక స్మశానవాటికను అభివృద్ధి చేయాలని గ్రామపంచాయతీ తీర్మానించింది. అలాగే గ్రామంలో డ్రైనేజీలపై రాంపులను పైకప్పులను వేయాలని, కోతులు కుక్కల నివారణ కోసం చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా వేసవిలో గ్రామంలో 14 బోర్లు ఉండగా 8 చేతి పంపులు మాత్రమే పనిచేస్తున్న నేపథ్యంలో మిగిలిన 5 చేతిపంపులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చేయించి ఆయా కాలనీలకు తాగునీరు అందించాలని పంచాయతీ పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, మండల పంచాయతీ అధికారి అబ్జల్, గ్రామ కార్యదర్శి ఆకార సురేష్ తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పక్కదారి పడుతున్న వంట గ్యాస్ సిలిండర్ లు

**నిబంధనలకు నీళ్లు వదిలిన అధికారులు.**

**.ఆత్మకూర్ ప్రభాతవార్త మార్చి 28**

ఆత్మకూరు మండలం కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో హోటళ్లు, చికెన్ సెంటర్లలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు వాడుతున్నారు. ఆత్మకూరులో పౌరసరఫరాల శాఖ అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గృహ వినియోగానికి మాత్రమే కేటాయించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను హోటల్ నిర్వాహకులు, చికెన్ సెంటర్ యజమానులు వాణిజ్య అవసరాలకు యధేచ్ఛగా వినియోగిస్తున్నారని తెలిసింది. డొమెస్టిక్ సిలిండర్ వినియోగించకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ, అనేక హోటళ్లలో, చికెన్ సెంటర్లలో అవే సిలిండర్లు బహిరంగంగానే ఉపయోగిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని చిన్నా, పెద్దా హోటళ్లు, చికెన్ సెంటర్లలో ఈ దుర్వినియోగం రోజురోజుకు పెరుగుతున్నా, సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకున్న ఘటనలు కనిపించకపోవడం గమనార్హం. నిబంధనలకు నీళ్లు వదిలిన అధికారుల నిరక్ష్యం కారణంగా ఈ అక్రమ వినియోగం నిర్భయంగా కొనసాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. సామాన్య ప్రజానికానికి తక్షణం లభించని సిలెండర్ లు వ్యాపారులకు వెంటనే అందుతున్నాయని తెలిసింది. దీంతో "ఆత్మకూరులో పౌరసరఫరాల అధికారులు ఉన్నారా లేరా?" అనే ప్రశ్నలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. సమస్య తెలిసినా అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖ అధికారులు స్పందించి మండలం, గ్రామాల స్థాయిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, హోటళ్లు, చికెన్ సెంటర్లలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల దుర్వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## శ్రీ రామ భక్తులతో ముస్లీం సోదరుల అలయ్ బలయ్

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 28:**

హాలియా పట్టణంలో శ్రీ రామ నవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారామ కళ్యాణం ఉరేగింపు ర్యాలి లో అధిక సంఖ్యలో పాల్గొన్న రామ భక్తులకి అమీర్ అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాలియా మైనారిటీ సోదరులు శుభాకాంక్షలు తెలుపుతూ మజ్జీగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమీర్ అలి మాట్లాడుతూ ముందుగా భక్తి శ్రద్ధలతో ఘనంగా శ్రీరామ నవమి జరుపుకుంటున్న భక్తులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సభను విజయవంతం చేయాలి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 28:**

ఏప్రిల్ 14వ తేదీన నిర్వహించే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభను జయప్రదం చేయాలని నేషనల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ బోయిని చంద్ర శేఖర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం హాలియా పట్టణ కేంద్రంలోని ఆ!!తీ అతిథి గృహంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ ఇంచార్జ్ జిల్లా శేఖర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభను విజయవంతం చేయాలని సభ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జోన్ చీఫ్ ఇంచార్జ్ ప్రభు కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మంచాల, జిల్లా అధ్యక్షులు రావులపాటి రవి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భాషిపాక శివ, నియోజక వర్గ ఇంచార్జ్ జిల్లా శేఖర్, లింగాల సైదులు, మామిడి లక్ష్మణ్, గడ్డమీది మహేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## బాలల అక్రమ రవాణాను నివారించాలి

**హసన్ పర్తి, మార్చి 28, ప్రభాతవార్త.**

హసన్ పర్తి మండలంలోని దేవన్నపేట గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో శనివారం మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూలనపై ,బాల్య వివాహాల పై అవగాహన సదస్సును ఎఫ్ ఎం ఎం సాంఘిక సేవ సమితి హసన్ పర్తి మండల కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ ఈ కార్యక్రమంలో ఈసంపల్లి సుదర్శన్ మాట్లాడుతూ మానవ, బాలల అక్రమ రవాణా ప్రపంచంలో, దేశంలో, రాష్ట్రంలో, వివిధ ప్రాంతాలలో, వివిధ రూపాలలో విస్తరించి ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. డబ్బు సంపాదన కొరకు మానవుల, అవయవాల దోపిడి చేస్తున్న ముఠాలు ఎక్కువగా ఉన్నందున బాల బాలికలు అక్రమ రవాణా పట్ల అవగాహన కలిగి ఉండి ఇతరులు, అపరిచిత వ్యక్తులు, మత్తు పదార్థములను ఇచ్చి మభ్యపెట్టి ప్రలోభలో పెట్టి చాక్లెట్లు ,బిస్కెట్లు, డ్రగ్స్, కలిపిన ఫ్రూట్స్ ఇచ్చి , మత్తు వల్ల స్పృహ కోల్పోగానే వారిని వేరే చోటికి తరలించి వారి నుండి కిడ్నీలు, లివర్, కన్నులు, గుండె తీసుకొని డబ్బులకు అమ్ముకొని వాళ్ళ జీవితాలను దుర్భరం చేస్తూ ఉన్నారని తెలిపారు. ఉద్యోగాల పేరు మీద, పని పేరు మీద ప్రలోభాలకు గురి చేస్తారు. అక్రమ ముఠా దారుల చేతుల్లోనికి వెళ్లకుండా నిఘా పెట్టవలసిన బాధ్యత ప్రతి విద్యార్థికి ఉందని చెప్పారు. అలాగే బాల్య వివాహాలు, 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి పెళ్లి చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రమాదేవి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ హబ్ స్పెషలిస్ట్ పర్సన్స్ స్వర్ణలత, మానస,సఖి వన్ స్టాప్ కేస్ వర్కర్ అనూష, షేర్ ఎన్జీవో మొబలైజర్ జమున, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు 60 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఇందన ధరలు పెరగకుండా ఉపశమనమిచ్చిన ఘనత మోడీదే

**.. బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్**

**పరకాల మార్చి 28 (ప్రభాతవార్త**

)పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకుండా ఉపశమనం కలిగించిన అసలు ఇంధన కొరతే రాకుండా సామాన్యులకు పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉండేలా నిర్దిష్ట చర్యలు తీసుకున్న ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజల బాగోగులకే ప్రాధాన్యత ఇచ్చే ప్రధాని నరేంద్ర మోదీ తక్షణమే స్పందించి, పెట్రోల్ పై ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గించడమేకాకుండా డీజిల్ పై ఉన్న ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా తొలగించడం ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి సామాన్యుల ప్రయోజనాలే ముఖ్యమని మరోసారి రుజువు చేసిందని ఆయన స్పష్టం



చేశారు. ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఇంధన సంక్షోభం నెలకొన్నప్పటికీ, మన దగ్గర పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకుండా నిర్దిష్ట చర్యలు తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా ఇంధన సంక్షోభం నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం పెట్రోల్ పై ఉన్న ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.13 నుంచి రూ.3కి తగ్గించారని, అలాగే, డీజిల్ పై లీటరుకు రూ.10గా ఉన్న ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా తొలగించిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. దీంతో, ఇరాన్ యుద్ధం కారణంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుత ాయేమో అని ఆందోళనకు గురైన సామాన్య వినియోగదారులందరికీ భారీ ఊరట కలిగిందని చెప్పారు

## రాజీమార్గమే రాజమార్గం

**జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జి. సాయి శరత్ పరకాలలో 437 కేసుల పరిష్కారంలోక్ అదాలత్ విజయవంతం**

**పరకాల మార్చి 28 (ప్రభాతవార్త )**



కక్షి దారులకు సత్వర న్యాయం అందించేందుకు జాతీయ లోక్ అదాలత్‌లు ఉపయోగపడుతాయని పరకాల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జి. సాయి శరత్ సూచించారు. శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల మేరకు, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో పరకాల కోర్టు ఆవరణలో నిర్వహించారు. కోర్టులో రెండు లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సాయి శరత్ మాట్లాడుతూ సత్వర న్యాయానికి లోక్ అదాలత్‌లు ఎంతో ఉపయోగపడతాయని, న్యాయవాదుల సలహాలు పాటించి న్యాయం పొందాలన్నారు.ఈ లోక్ అదాలత్‌లలో 437 కేసుల పరిష్కారం చేసి బాధితులకు 12,32,750 రూపాయల పరిహారం అందించామన్నారు.న్యాయవాదులు, కక్షి దారులకు సూచించిన విధంగా కేసులను రాజీ చేసుకుని ఆర్థిక ఇబ్బందులు, సమయం ఆదా చేసుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లలో ఇరు పార్టీలకు సమన్యాయం చేసేందుకు కక్షి దారులు, న్యాయవాదులు, కోర్టు విధులు నిర్వహించే పోలీసులు సమన్వయం చేసుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో అదనపు జడ్జి శ్రీవల్లి శైలజ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రుద్రిక, ఏ జి పి మెరుగు శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండల భద్రయ్య, లోక్ అదాలత్ సభ్యులు ఒంటేరు రాజమోళి, రవికుమార్, పరకాల, ఆత్మకూర్, దామెర, శాయంపేట పోలీసులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు

## ఆర్టీసీలో తక్షణమే ఉద్యోగ నియమాకాలు చేపట్టండి

**మార్చి 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

టీ జి ఎస్ ఆర్ టి సి లో తక్షణమే ఉద్యోగ నియమాకాలు చేపట్టాలని తెలంగాణ కార్మిక సమాఖ్య నాయకులు రాజిరెడ్డి ఒక ప్రకటన ప్రభుత్వాన్ని కోరారు ఆయన శనివారం ముఖ్యమంత్రి కి లేఖ రాస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 6 నెలలు క్రితం 1000 డ్రైవర్ల, 743 శ్రామిక్స్ నియామకాల గురించి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నోటిఫికేషన్ ఇచ్చినది. కాని రిక్రూట్మెంట్ ప్రక్రియ ఇంతవరకు ప్రారంభించలేదు. మరియు ఆర్టీసీ . ర ఎాణా శా ఖామం త్రి గత పార్లమెంటు ఎన్నికల సమయం నుండి ప్రతి మీడియా సమావేశంలో ఆర్టీసీ లో కొత్తగా 3038 పోస్టులకు పర్మిషన్ ఇచ్చామని చెప్పడం జరుగుతుంది. కానీ ప్రభుత్వం 3038 పోస్టులకు పర్మిషన్ ఇచ్చినప్పటికీ 20 మాసాలు అవుతున్న ఒక్క నియామకం జరుగలేదు అని అన్నారు రవాణాశాఖామాత్యులు పదే పదే ప్రతి మీడియా సమావేశంలో చెప్పడం వలన ప్రభుత్వం పైన ప్రజల్లో, నిరుద్యోగులలో , ఆర్టీసీ కార్మికులలో ఆర్టీసీ లో కొత్త ఉద్యోగాలు వస్తాయా రావా అనే సందిగ్ధంలో పడ్డారు. తెలంగాణ వచ్చిన సమయంలో ఆర్టీసీ లో సుమారు 56 వేలకు పైగా కార్మికులు ఉండెను అప్పటి నుండి ఇప్పటి వరకు ఆర్టీసీలో సుమారు 19 వేల మంది రిటైర్డ్ మరియు ఇతరత్రా కారణాల వలన తగ్గి ఇప్పుడు 38,292 మంది పని చేస్తున్నారు, 56 వేల మంది కార్మికులు ప్రతి రోజు 30 లక్షల కి.మీ లు ఉత్పత్తి చేసేవారు. కాని 19 వేల మంది తగ్గిన తర్వాత 38 వేల మందితో 35.19 లక్షల కిమీ ఉత్పత్తికి పెంచడం వలన రిటైర్ అయిన 19 వేల మంది చేసే పనులతో పాటు అదనంగా 5 లక్షల కిమీ పెంచడం మంటే ప్రతి ఒక్కరి పై 60 శాతం పనిభారం పెంచడం జరిగింది. మహాలక్షి ్మ పథకం అమలులో చాలా ఇబ్బందులు పడుతూ, 2024 సంవత్సరంలో మేడారం జాతర స్పెషల్స్ , ప్రతి సంవత్సరం దసరా, మరియు సంక్రాంతి పండుగలకు స్పెషల్ సర్వీసులు 19 వేల మంది సిబ్బంది తగ్గినప్పటికీ అదనపు పనిభారాలను మోస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఛాలెంజ్ లను ప్రతిష్టాత్మకంగా భావించి విజయవంతం చేస్తూ ప్రభుత్వ ప్రతిష్టతను పెంచుతున్నారు. లీవు అడిగినచో నో ఫోజిషన్ అని అత్యవసర సమయంలో కూడా లీవులు ఇవ్వకుండా డబుల్ డ్యూటీలు చేయాలని వేధింపులు చేయడం జరుగుతుంది.. 1000 మంది డ్రైవర్స్ గురించి మరియు 743 శ్రామిక్ పోస్టుల గురించి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నోటిఫికేషన్ ఇచ్చింది.కాని 6 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు రిక్రూట్మెంట్ ప్రాసెస్ ప్రారంభించలేదు వెంటనే రిక్రూట్మెంట్ చేయడానికి ఆదేశాలు ఇవ్వగలరు 1500 మంది కండక్టర్ల నియామకాలు చేయడానికి అనుమతి కోరుతూ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కు పంపగా అక్కడనే పెండింగ్ లో ఉంది వెంటనే ఫైనాన్స్ డిపార్ట్మెంట్ 1500 మంది కండక్టర్ల పోస్టులకు అనుమతి ఇచ్చేలా మరియు వెంటనే ఆ కండక్టర్ పోస్టులకు వెంటనే నియామకాలు చెపట్టే విధంగా ఆదేశాలుఇవ్వగలరు .డ్రైవర్ల ,కండక్టర్ల, శ్రామికుల నియామకాలు చేస్తే కార్మికుల పైన ఆఫ్ లో డ్యూటీ చేయాలని కాని .కాంగ్రెస్ ప్రజా పాలనలో ఆర్టీసీ లో కొత్త ఉద్యోగాలు వస్తాయని ఎంతో ఆశతో వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు కు ఆదేశాలు ఇచ్చి వెంటనే డ్రైవర్, శ్రామిక్స్ పోస్టుల రిక్రూట్మెంట్ ప్రక్రియను పూర్తి చేసే విధంగా ఆదేశాలు ఇచ్చి ఆర్టీసీ కార్మికులలో ఉన్న అసంత్రుప్తిని, మరియు నిరుద్యోగుల ఎదురు చూస్తున్న ఆశలను, కళలను నెరవేర్చడానికి ఈ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు .

## ఉచిత మధుమేహ పరీక్ష శిబిరం

**హసన్ పర్తి, మార్చి 28, ప్రభాతవార్త.**

షుగర్ వ్యాధి పట్ల జాగ్రత్తగా ఉంటూ, పరీక్షలు చేయించుకుంటూ, డాక్టర్స్ సలహా ప్రకారం నడుచుకోవడం వల్ల ఇబ్బందులుండవని డాక్టర్. రంజిత్ రావు అన్నారు. ఎర్రగట్టు గుట్ట బాలాజీ గార్డెన్స్ వెనుక సూర్య టవర్స్ లో సత్య సాయి ,వాసవి క్లబ్ హసన్ పర్తి అధ్వర్యంలో డాక్టర్ .మోహన్స్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్, హనుమకొండ , ఉచిత మధుమేహ ప్రత్యేక శిబిరం శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 100 మంది పరీక్షలు చేయించుకుని , సంబంధిత మందులు , సలహాలు తీసుకున్నారు .ఈ క్యాంపులో మేనేజర్ శ్రవణ్, ప్రమోద్, శ్రేయ పరీక్షలు చేయగా పాపిశెట్టి శ్రీధర్, చకిలం రాజేశ్వర్ రావు, గౌరిశెట్టి కృష్ణమూర్తి, సంద్రు నాగేందర్, దూబల భాస్కర్, పుల్ల దుర్గారాం, రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముంబై సభ విజయవంతం చేయాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్**

**పరకాల మార్చి 28 (ప్రభాత వార్త )**



ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఏప్రిల్ 7న ముంబైలో నిర్వహించనున్న జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ముంబైలో జరిగే జాతీయ స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై రాష్ట్రాలే నిర్ణయం తీసుకోవచ్చని తీర్పు ఇచ్చినప్పటికీ దేశంలోని 29 రాష్ట్రాల్లో అమలు జరగడం లేదన్నారు. కొన్ని రాష్ట్రాల్లో అమలు జరుగుతున్న నేపథ్యంలో మిగతా రాష్ట్రాల్లో కూడా వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ముంబైలో జరిగే జాతీయ సమావేశం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించారన్నారు. గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి భారీగా ప్రజలను తరలించేందుకు కార్యాచరణ రూపొందించమన్నారు.

## ఉద్యమకారులను అరెస్టు చేయడం దుర్మార్గం

**మలిదశ ఉద్యమకారుడు బొచ్చు కుమార్**

**పరకాల మార్చి 28 (ప్రభాత వార్త )**



ఉద్యమకారులను అరెస్టు చేయడం దుర్మార్గమని మలిదశ ఉద్యమకారుడు బొచ్చు కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలని టి యు జేఏసీఉద్యమ నాయకురాలు భోగె పద్మ ఆధ్వర్యంలో శనివారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపడితే పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లో తరలించారన్నారు.భోగే పద్మను అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషనుకు తరలించడం దుర్మార్గమని కుమార్ హెచ్చరించారు. మొక్కవోని ధైర్యంతో పోలీస్ స్టేషన్ లోనే దీక్ష కూర్చోవడం జరిగిందన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఆరు గ్యారెంటీల్లో ఒకటైన నిజమైన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఎఫ్ఐఆర్‌తో సంబంధం లేకుండా వెంటనే కేటాయించాలని కోరారు.గుర్తింపు కార్డులతోపాటు పింఛన్, ఉచిత బస్‌పాస్, హెల్త్‌కార్డు, వడ్డీలేని రుణాలు ఇవ్వడంతోపాటు సంక్షేమ పథకాల్లో ప్రత్యేక కోటా కల్పించాలని సూచించారు.ఉద్యమకారులకు రావలసిన న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని అరెస్ట్ చేసిన ఉద్యమకారులను బేషరతుగా విడుదల చేయాలని బొచ్చు కుమార్ డిమాండ్ చేశారు.

## బుద్ధ వనం సందర్శించిన ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులు

**నాగార్జునసాగర్, ప్రభాతవామ్తార్చి, 28:**

నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని శనివారం నాడు ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులు సందర్శించారు. హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీలంక బుద్ధ శాసన మత సాంస్కృతిక శాఖ మంత్రి హెనిడుమ సునీల్ సెనెవి విజయ విహార్ అతివృహానికి చేరుకోగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష ్మయ్య, టూరిజం హోటల్స్ జనరల్ మేనేజర్ నాదన్, మిర్యాలగూడ డి. ఎస్. పి రాజశేఖర్ రాజు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.